# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

January - March, 2021 | For private circulation only | Volume - 1 Issue - 9





విజయవాడ







**వాసిరెడ్డి పద్మ**

ఛైర్‌పర్సన్, ఎ.పి. ఉమెన్ కమిషన్

అపరిశుభ్ర వృత్తులే జీవనాధారంగా బ్రతుకుతూ ఎటువంటి గుర్తింపూ లేకపోయినా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములుగా ఉన్న సఫాయి కర్మచారుల సేవలు అభినందనీయం.

**కె. సునీత**

ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎ.పి. సాంఘిక సంక్షేమశాఖ

సఫాయి కార్మికుల కుటుంబాలలోని యువతీ యువకులకు ప్రముఖ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణలు అందించి ఉపాధి కల్పించడానికి సాంఘిక సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నది.

**టి. కృష్ణప్రసాద్**

తెలంగాణ రిటైర్డ్ డి.జి.పి.

సమాజ అభివృద్ధికి నిత్యం తోడ్పాటు నందిస్తున్నప్పటికీ సఫాయి కార్మికులకు ప్రభుత్వం నుండి సరైన గౌరవము, గుర్తింపు లేకపోవడం బాధాకరం

కులం పునాదుల మీద మీరు ఏమీ సాధించలేరు, ఒక జాతిని నిర్మించలేరు, ఒక నీతిని నిర్మించలేరు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్



కమ్యూనిటీలో రావలసిన మార్పులపై డి.బి.ఆర్.సి. ప్రచురించిన పోస్టర్ల ఆవిష్కరణ

**అపరిశుభ్ర వృత్తిలో జీవిస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం మరియు పౌర సమాజం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో "రాష్ట్రస్థాయి సఫాయి కర్మచారి సమ్మేళనం" ను సంస్థ కార్యదర్శి అల్లడి దేవకుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైయస్, (మురళీకృష్ణ ట్రస్టు), అరవింద్ (ఐ.జి.ఎస్.ఎస్.ఎస్.), ఎమ్ దేవపాల్ (మేడ్), డి. రోషన్‌కుమార్ (సీడ్స్), సుజ్ఞానరాణి (సి.డబ్ల్యు.సి.), గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమగోదావరి తదితర జిల్లాల నుండి 500 మంది సఫాయి కార్మికులు పాల్గొన్నారు.**

**ఎ.పి. ఉమెన్ కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ** మాట్లాడుతూ మనమంతా నిత్యం వెళ్ళే రోడ్లూ, చుట్టుపక్కల ప్రదేశాలు చక్కగా శుభ్రంగా ఉండడంలో కనపడని ఎంతోమంది కార్మికుల శ్రమ ఉంటుందని అయితే నేటి సమాజంలో వారి కృషిని గుర్తించి తోడ్పడేవారు చాలా కొద్దిమందే ఉండడం బాధాకరం అన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండా నేటికీ వెనుకబాటుతనంలో జీవిస్తున్న వేస్ట్ పిక్కర్ల సంక్షేమం కోసం కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి. సేవలు అభినందనీయమని అన్నారు. పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారి వేతనం 12 వేల నుండి 18 వేలకు పెంచారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వాలంటరీ మరియు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గుర్తింపు కార్డుల జారీ, సంక్షేమ పథకాల అమలులోని లోపాలను సరిచేసుకునేందుకు మార్గం సుగమమైందని, ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాల అభివృద్ధి విద్యతోనే సాధ్యమౌతుందని, కావున ఇబ్బందులు ఎదురైనప్పటికీ వేస్ట్ పిక్కర్లందరూ మానక తమ పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు.

**ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీత** మాట్లాడుతూ సఫాయి కార్మికుల కుటుంబాలలో యువతీ యువకులకు ప్రముఖ నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణలు అందించి వారికి ఉపాధి కల్పించడానికి తమ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి నాడు నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన మొ॥ కార్యక్రమాలను అమలుచేస్తోందని, ఇవన్నీ సఫాయి కార్మికులకు దరిచేరేలా డి.బి.ఆర్.సి. కృషి చేయాలని కోరారు. సఫాయి కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన ఋణాలను తమ శాఖ ద్వారా ఎక్కువమందికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. మాన్యువల్ స్కావెంజింగ్ నిర్మూలనకై స్వచ్ఛ భారత్ పథకం క్రింద యంత్రాల వినియోగానికై ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలోని సఫాయి కార్మికుల ఇబ్బందులు, అవసరాలను తెలియజేస్తూ నివేదికను తయారుచేసి అందజేసినట్లయితే వారి అభివృద్ధికై తనవంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో భాగంగా సఫాయి కార్మికులుగా నిజజీవితంలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని, సమస్యలను కొంతమంది సఫాయి కార్మికులు అధికారులతో పంచుకున్నారు.

**తెలంగాణా రిటైర్డ్ డి.జి.పి. తెన్నేటి కృష్ణప్రసాద్** మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు, డ్రైనేజి వర్కర్లు, చెత్త ఏరుకునేవారు, మల మూత్రాలను ఎత్తివేసేవారు మొ॥ వారుగా సఫాయి వృత్తిలో కొనసాగుతున్న కార్మికుల సమస్యలపై ప్రభుత్వ దృష్టి సారించాలని అభిప్రాయపడ్డారు. సఫాయి కార్మికుల మానవ గౌరవాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సభ్యసమాజంపైన కూడా ఉందని విశ్లేషించారు. కమ్యూనిటీ అభివృద్ధి విద్యతోనే సాధ్యమన్న నినాదాన్ని నిజం చేసే దిశగా సఫాయి కార్మికుల పిల్లల కొరకు అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం డి.బి.ఆర్.సి. చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు 49% గా వున్న దిగువ మధ్యతరగతి ప్రజలశాతం 73 సం॥ల స్వాతంత్ర్యానంతరం ప్రస్తుతం 29%గా ఉంది. అంటే పేదరిక నిర్మూలన కొరకు ప్రభుత్వం, ప్రజలు ఎంతో కృషి చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. చేతులతో మలమూత్రాలు ఎత్తివేసే వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక చట్టం వచ్చినా అది ఇంకా అమలుకాకపోవడం అమానవీయమని అన్నారు. సఫాయి కార్మికులకు వృత్తి నైపుణ్యాల్ని పెంపొందించి వారిని సూక్ష్మ, చిన్నతరహా వ్యాపారాలు చేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు.

ప్రోగ్రాం కోఆర్డినేటర్ సి.హెచ్. అనిల్‌కుమార్ మాట్లాడుతూ డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో గత 5 సం॥లుగా నిర్వహించిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలల విజ్ఞాన కేంద్రాలలో సేవలు అందిస్తున్న టీచర్లను మెమెంటోలతో సత్కరించారు.

ప్రజాగాయకులు పి.వి. రమణ బృందం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ★


నా ప్రజలే ఈ దేశంలో నిజమైన సామ్యవాదాన్ని స్థాపిస్తారు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్








తెనాలి యడ్లలింగయ్య కాలనీ నుండి వచ్చిన వేస్ట్ పికర్ **పి. సుబ్బమ్మ** మాట్లాడుతూ కరోనా లాక్‌డౌన్ కారణంగా పనులు లేక తిండికి ఎంతో ఇబ్బంది పడ్డాము. ఆ సమయంలో డి.బి.ఆర్.సి. మాకు అండగా నిలిచి నిత్యావసర సరుకులు అందించి, మా పిల్లల చదువులు ఆగకుండా ఎడ్యుకేషన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేశారు.





విజయవాడ కృష్ణ వారధి నుండి వచ్చిన వేస్ట్‌పికర్ వి. అనిత మాట్లాడుతూ ఎటువంటి సహాయము, గుర్తింపు లేకుండా దుర్భరంగా జీవిస్తున్న మాకొరకు డి.బి.ఆర్.సి. అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గుర్తింపు కార్డులు రావడానికి ఎంతో కృషిచేసి మా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి, మాకు పక్కాఇళ్ళు మంజూరు అయ్యేలా సహకరించింది.

## ప్రతిపాదనలు

- సఫాయి కర్మచారుల జీవన భద్రతకు, సామాజిక భద్రతను పరిరక్షించడానికి నిర్దిష్టమైన విధివిధానాలను రూపొందించి అమలు చేయాలి.
- సఫాయి కార్మికులందరిని గుర్తించి వారికి వృత్తిపరమైన గుర్తింపు కార్డులు జారీ చేయాలి.
- వేస్టు పికర్లను ఘన వ్యర్థాల నిర్వహణలో భాగస్వాములను చేయాలి. వ్యర్థాల సేకరణ వేస్ట్ పికర్ల హక్కుగా గుర్తించాలి.
- ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు 2016ను అన్ని మున్సిపాలిటీల్లో పటిష్టంగా అమలుచేయాలి.
- బెంగళూరు, పూణే వంటి నగరాల్లో వలే అన్ని పట్టణాల్లో పొడి చెత్త సేకరణ కేంద్రాలను ఏర్పాటుచేయాలి. చెత్తను వేరుచేసుకొనుటకు మరియు నిల్వ చేసేందుకు అవసరమైన స్థలాలను కేటాయించాలి.
- సఫాయి కర్మచారులకు అవసరమైన రక్షణ పరికరాలను స్థానిక సంస్థలు ఉచితంగా అందించాలి.
- పారిశుధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.
- సఫాయి కర్మచారులలో వృత్తి, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక పథకాలను అమలుచేయాలి.
- రాష్ట్రస్థాయి సఫాయి కర్మచారి కమిషన్‌ను ఏర్పాటు చేయాలి.
- 2014 మార్చిలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి 1993 తర్వాత సెప్టిక్ ట్యాంకులు, డ్రైనేజీలలోకి దిగి మరణించిన ప్రతి సఫాయి కర్మచారికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీచేయాలి.
- చేతులతో మల మూత్రాలను ఎత్తివేయడాన్ని నిషేధిస్తూ తీసుకువచ్చిన Prohibition of Manual Scavengers & their Rehabitation Act-2013 ను పటిష్టంగా అమలుపరచాలి.
- రాష్ట్రంలో వివిధ పట్టణాల్లో కాంట్రాక్టు పద్ధతిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వర్కర్లను శాశ్వత ఉద్యోగులుగా తీసుకొని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి.
- అపరిశుభ్ర వృత్తులు చేస్తున్న 50 సం॥లు నిండిన ప్రతి సఫాయి కర్మచారీకు నెలకు రూ॥ 5,000 లు పెన్షన్ ఇవ్వాలి.
- మహిళా వేస్ట్‌పికర్లకు వైయస్ఆర్ చేయూత ద్వారా స్వయం ఉపాధి పథకాలకు ఋణాలివ్వాలి. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా వేస్టు పికర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి వారిని వృత్తి నిపుణులుగా తీర్చిదిద్దాలి.
- ప్రతి సఫాయి కర్మచారికి వారు నివశిస్తున్న పట్టణము/ నగర పరిధిలోనే స్వంత ఇల్లును ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలి.
- సఫాయి కర్మచారులకు హామీతో నిమిత్తం లేకుండా కార్పొరేషన్ ద్వారా ఋణాలు మంజూరు చేయాలి.
- మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో చదువుకుంటున్న బాల బాలికలకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక స్కాలర్ షిప్‌లు ం రాష్ట్రంలో అమలుజరిగేవిధంగా తగు చర్యలు తీసుకోవాలి.
- ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన మహిళలకు, బాలికలకు అందజేస్తున్న వైయస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాన్ని మైదాన ప్రాంతాలలోని గిరిజన సఫాయి కార్మికులకు కూడా విస్తరించాలి. ★

సమాజ అభివృద్ధి, ఆ సమాజంలోని స్త్రీల అభివృద్ధితోనే లెక్కించాలి. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

# వేస్ట్ పిక్కర్లను డోర్-టు-డోర్ వేస్ట్ కలెక్షన్‌లో భాగస్వాములను చేసేందుకు కృషి చేస్తాం

- **జి. గీతాంజలి,** సి.ఎమ్. హెచ్.ఒ., విజయవాడ




**విజయవాడ నగర పరిసర ప్రాంతాలలో రోడ్ల మీద నుండి చెత్తను ఏరుకుంటూ దానిని అమ్మగా వచ్చిన ఆదాయంపై జీవిస్తున్న వేస్ట్ పిక్కర్లకు అన్నివిధాలా తోడుంటామని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సిఎమ్‌హెచ్ఒ జి. గీతాంజలి అన్నారు.**

మార్చి 13, 2021న విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ పరోక్షంగా నగర పరిశుభ్రతలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వేస్ట్ పిక్కర్లకు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా డోర్-టు-డోర్ కలెక్షన్‌లో భాగస్వామ్యం కల్పించి ఉపాధిని అందించేందుకు తగిన ప్రణాళికలను కార్పొరేషన్ రూపొందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే నగర పరిధిలోని 30 మంది వేస్ట్ పిక్కర్లకు కార్పొరేషన్‌లో పారిశుధ్య కార్మికులుగా ఉపాధి కల్పించినట్లు తెలియజేశారు. సమాచార లేమితో ఎంతోమంది అర్హులైన వారుకూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందలేకపోతున్నారని, డిబిఆర్‌సి వంటి సంస్థలు వేస్ట్ పిక్కర్ల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న వివిధ అవగాహనా కార్యక్రమాలు, సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

డిబిఆర్‌సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేస్ట్‌పిక్కర్లంతా చెత్త ఏరుకునే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ రక్షణ పరికరాలను (గ్లౌజులు, మాస్క్, షూస్ మొ॥) ఖచ్చితంగా ఉపయోగించాలని సూచించారు. తద్వారా తమని తాము ఆరోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చని తెలియజేశారు. అంతేకాక వేస్ట్ పిక్కర్లు చెత్త ఏరుకోవడం మీదనే ఆధారపడకుండా ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ప్రత్యామ్నాయ జీవనోపాధుల వైపు మరలి జీవనశైలిలో మార్పుకై ముందడుగు వేయాలని ఆయన కోరారు. మరియు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత రోజువారీ జీవనంలో ఒక చక్కని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు



కార్యక్రమానికి హాజరయిన వేస్ట్‌పిక్కర్ **గంధసిరి దుర్గ** మాట్లాడుతూ చెత్తను ఏరుకోవడం ద్వారా వచ్చిన ఆదాయంపై మాత్రమే ఆధారపడి జీవించేవాళ్ళమైన మాకు రోడ్లమీద చెత్తని ఏరుకునే సమయంలో కూడా అనేక సమస్యలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కొన్నిసార్లు చెత్త ఏరుకునేటప్పుడు స్థానికులు మమ్మల్ని చిన్నచూపు చూస్తూ దుర్భాషలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి వాడలలో కనీస అవసరతలు కూడా లేని ప్రదేశాలలో ఎంతో దుర్భరంగా జీవిస్తున్నాం కావున మా సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించవలసిందిగా సి.ఎమ్. హెచ్.ఒ. గారిని కోరడం జరిగింది.

డిబిఆర్‌సి విజయవాడ సిటీ కోఆర్డినేటర్ గంజి ఝాన్సీరాణి, కృష్ణాజిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి, వై.సి.ఎన్. మూర్తి, వేస్ట్ పిక్కర్లు తదితరులు పాల్గొన్నారు. *


మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి అందుకే దేవుడి మీద కానీ, మహానుభావుల మీద కానీ ఆధారపడవద్దు - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# వేస్ట్ పిక్కర్లు ప్రభుత్వ గుర్తింపుకై వలసలను విడిచిపెట్టాలి

**- గోపాలకృష్ణ,** ఎమ్.హెచ్.ఒ., ఏలూరు



**పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో పరోక్షంగా వేస్ట్ పిక్కర్లు భాగస్వాములుగా ఉంటున్నప్పటికీ ప్రభుత్వం నుండి సరైన గుర్తింపు లభించకపోవడానికి కారణం వలసలు వెళ్ళడమే అని అభిప్రాయపడ్డారు ఏలూరు మున్సిపల్ ఆరోగ్య అధికారి గోపాలకృష్ణ.**

మార్చి 19, 2021న ఏలూరు లేడీస్‌క్లబ్ నందు డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "వేస్ట్‌పిక్కర్లకు మున్సిపల్ కార్పొరేషన్ మరియు మెప్మా అధికారులతో ముఖాముఖి" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వేస్ట్‌పిక్కర్లు ప్రభుత్వ గుర్తింపు పొందేందుకు వలసలను విడిచిపెట్టి స్థిరంగా ఒక ప్రాంతంలో నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలు, ప్రభుత్వ పాఠశాలల ద్వారా బాల బాలికలందరికీ విద్యనందించేందుకు ప్రయత్నిస్తుంటే వేస్ట్ పిక్కర్లు ప్రభుత్వ సేవలను వినియోగించుకోకుండా పిల్లలను సైతం తమతో చెత్త ఏరుకునేందుకు తీసుకువెళ్ళడం సరైన పద్ధతి కాదని, అలాచేయడం వలన పిల్లల భవిష్యత్తు ఇంకా అంధకారంలోనికి వెళ్ళే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

మెప్మా అధికారి నానిబాబు మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికి మెప్మా అన్నివిధాలా సహకరిస్తుందని తెలియజేశారు. అసంఘటితంగా ఉన్న వేస్ట్ పిక్కర్లంతా ఐకమత్యంగా ఉన్నట్లయితే కమ్యూనిటీలో చక్కని మార్పు తీసుకురాగలరని తెలియజేశారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వేస్ట్ పిక్కర్లు గ్రూపులుగా (గ్రూపుకు




10 మంది చొప్పున) ఏర్పడినట్లయితే మెప్మా నుండి రుణాలు పొందే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ విధంగా గ్రూపుల ంగా ఏర్పడడం వలన గ్రూపులలోని సభ్యులకు పొదుపు చేయడం అలవాటు అవుతుందని మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన వైఎస్సార్ ఆసరా, వడ్డీలేని రుణాలు, రుణమాఫీ మొ॥ పథకాల ద్వారా సులభంగా లబ్ది పొందవచ్చని సూచించడం జరిగింది.

డిబీఆర్‌సీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లందరూ ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక మొ॥ సంక్షేమ పథకాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. వేస్ట్ పిక్కర్లు ప్రతి ఒక్కరూ పని సమయంలో రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించడం జరిగింది.



**మెప్మా డిస్ట్రిక్ట్ మిషన్ మేనేజర్ మహాలక్ష్మి** మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లంతా ముందుగా ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని అన్నారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ వీలైనంత వరకూ అందుబాటులోనిపౌష్టికాహారాన్ని సమయానికి తీసుకోవాలని సూచించారు. చదువుకోనప్పటికీ రోజువారీ సంపాదన మరియు ఖర్చులపై ప్రతి కుటుంబ యజమానికి సరైన అవగాహన ఉండాలని తెలియజేశారు. అత్యవసర సమయాలలో ఇతరులపై ఆధారపడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు అవసరమైన గుర్తింపు కార్డులను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని తెలియజేశారు.

డిబిఆర్‌సి సిటీ కోఆర్డినేటర్ బి. సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎస్. జ్యోతి, కమ్యూనిటీ మొబిలైజర్ జి. ఝాన్సీరాణి మరియు వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు. *




దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్ల చేత వేస్ట్ పిక్కర్ల కొరకు ఏర్పాటు చేయబడిన సహకార సంఘం యొక్క విధి విధానాలను సంఘంలో సభ్యత్వం పొందడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ తెనాలి, విజయవాడ పరిసర ప్రాంతాలలోని వేస్ట్ పిక్కర్లకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

సమస్యలను తమంతట తామే పరిష్కరించుకునేలా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేందుకు సహకార సంఘం అన్ని విధాలా సహకరిస్తుందని వివరించడం జరిగింది. ప్రస్తుతం ఈ వేస్ట్ పిక్కర్స్ పరస్పర సహాయక సహకార సంఘం లో 356 మంది సభ్యులుగా చేరి 240 మంది పొదుపు చేసుకుంటున్నారు. వీరిలో 29 మంది తమ అవసరాల నిమిత్వం రూ।। 3,000/- ల రుణాల్ని పొంది ఉన్నారని తెలియజేయడం జరిగింది.

# వేస్ట్ పిక్కర్లకు పరస్పర సహాయక సహకార సంఘం ప్రయోజనాలపై అవగాహనా కార్యక్రమాలు

గుంటూరు జిల్లాలోని రోడ్లమీద చెత్త కాగితాలు, ప్లాస్టిక్ అట్టపెట్టెలు, ఇనుము మరియు ఇతర వ్యర్థాలను ఏరుకుంటూ వాటిని అమ్మగా వచ్చిన ఆదాయంపై జీవనం సాగిస్తున్న 18 నుండి 65 సం।।ల లోపు వేస్ట్ పిక్కర్లంతా వేస్ట్‌పిక్కర్ల పరస్పర సహాయక సహకార సంఘంలో చేరేందుకు అర్హులని, 500/-రూల సభ్యత్వ రుసుమును చెల్లించి జీవితకాల సభ్యత్వం పొందవచ్చని తెలియజేయడం జరిగింది.




ఆర్థికంగానే కాకుండా సామాజికంగా కూడా వేస్ట్ పిక్కర్లు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు ఆరోగ్యం, విద్య మరియు ప్రత్యామ్నాయ జీవనోపాధుల గురించి అవగాహన కల్పించి, సంఘ సభ్యులు కమ్యూనిటీ

ఈ అవగాహనా కార్యక్రమాలలో 29 ప్రాంతాలలోని 456 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు.


వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా।। బి.ఆర్. అంబేద్కర్

# సహకార సంఘం ద్వారా రుణాలు పొందిన సభ్యుల స్పందన...



నా పేరు **జంగ స్వరూపరాణి**

నా వయసు 39 సంవత్సరాలు. నేను స్వర్ణభారతి నగర్‌లో 15 సంవత్సరాలుగా నివసిస్తున్నాను. నేను పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తూ ఉన్న క్రమంలో నాకు బైక్ యాక్సిడెంట్ జరిగి కాలు విరిగింది. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం డబ్బులు అవసరమైనవి. వడ్డీ వ్యాపారస్థుల దగ్గర నుండి వడ్డీకి డబ్బులు తీసుకుంటే తిరిగి కట్టలేమని తీసుకోలేదు. అప్పటికే కోఆపరేటివ్ లో సభ్యత్వం పొంది పొదుపు చేసుకున్నాను. నాకు కోఆపరేటివ్ సొసైటి ద్వారా లోన్ ఇచ్చారు. వాటిని తీసుకుని మెడికల్‌కి మరియు హాస్పిటల్ ఖర్చులకు వాడుకున్నాను.

---



నా పేరు **చాట్రగడ్డ మేరీ**

నా వయస్సు 40 సంవత్సరాలు. నేను, మా ఆయన, మా పాప ముగ్గురము శ్రీకృష్ణదేవరాయ నగర్‌లో నివాసం ఉంటాము. మా ఆయన ఇనుప సామాన్ల వ్యాపారం చేస్తూఉంటాడు. రోజుకు 200 రూ॥లు కూడా వచ్చేవి కావు. ఇంట్లో తినడానికి కూడా చాలా ఇబ్బంది పడుతూ ఉంటాము. పాప 9వ తరగతి చదువుతుంది. కుటుంబ ఖర్చులు మరియు పాప చదువు విషయంలో డబ్బులు అవసరం అయినప్పుడల్లా 10/- వడ్డీకి డబ్బులు తీసుకొనివచ్చి పాపకి బుక్స్, స్కూల్ ఫీజులు చెల్లించేవారము. అప్పులు తిరిగి కట్టలేని పరిస్థితి. ఆ సమయంలో డి.బి.ఆర్.సి. సంస్థ వాళ్ళు కోఆపరేటివ్ సొసైటి గురించి మాకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆ సమయంలో మాకు అవసరం లేదు అనుకున్నాము. అయినప్పటికీ కూడా వారు పలుమార్లు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. సరే అని సభ్యత్వం పొందాను. కొన్ని నెలలు పొదుపులు కూడా చేసుకున్నాను. కొన్ని నెలలుగా నా భర్త అనారోగ్య కారణాల వలన పనికి వెళ్ళలేక పోతున్నారు. కుటుంబ పోషణ భారం అయిన సమయంలో కోఆపరేటివ్ తరపున ప్రత్యామ్నాయ జీవనోపాధుల గురించి అవగాహన కల్పించి మమ్మల్ని ప్రోత్సహించారు. మా కుటుంబానికి బల్లబండి ఉచితంగా ఇచ్చారు. బల్ల బండి మీద పండ్లు పెట్టుకొని (అరటిపండ్లు) అమ్ముకుంటూ ప్రస్తుతం రోజుకు రూ. 400/-లు సంపాదించగలుతున్నాము. ఉన్న అప్పులు తీర్చుకున్నాము, మా పాప చదువుకి కోఆపరేటివ్ లోన్ ఇచ్చిఉన్నారు. మా పాప కూడా ప్రతిరోజూ స్కూల్‌కు వెళ్తోంది. ఇప్పుడు నేను, మా కుటుంబం చాలా ఆనందంగా ఉన్నాము.

---

నా పేరు **కత్తి దాసు**



నా వయస్సు 60 సంవత్సరాలు. వడ్డేశ్వరంలోని రైల్వే ట్రాక్ పక్కన చిన్న పాక వేసుకుని 13 సంవత్సరాలుగా ఉంటున్నాము. నేను, నా భార్య ఇద్దరు కలిసి రోజూ దాదాపు 5 కిలోమీటర్లు, చుట్టుపక్కల ప్రాంతాలలో తిరిగి చెత్త కాగితాలు, అట్టపెట్టెలు మరియు ఇనుప సామాన్లు ఏరుకుంటూ వాటిని అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఏరుకున్న సరుకు మొత్తం భుజాలపైన తెచ్చుకోవాల్సిన పరిస్థితి. భుజాలపై మోయలేక స్క్రాప్ షాప్‌లో రిక్షా తీసుకుంటూ రోజుకు 50 రూ.లు బండికి కట్టవలసి వస్తోంది. రోజుకు వంద రూపాయలు కూడా సంపాదించలేక రెండు పూట్లా తిండి తినడానికి కూడా లేని పరిస్థితికి ఇద్దరం దిగులుగా ఉన్నాము. మేము ఉండే స్థలం ఓనరు కూడా వచ్చి ఖాళీ చేయమని పలుమార్లు మమ్మల్ని ఇబ్బంది పెట్టారు. ఇద్దరం ట్రైన్ క్రిందపడి చనిపోదామని కూడా నిర్ణయించుకున్నాం. ఆ సమయంలో డి.బి.ఆర్.సి. సంస్థవాళ్ళు మెడికల్ క్యాంపులు, చైల్డ్ మ్యారేజ్ గురించి అవగాహన కార్యక్రమాలు పెట్టడం, కోఆపరేటివ్ గురించి అవగాహన కల్పించడం చేశారు. మొదట్లో మాకు వారు చెప్పేది ఏంటోఅర్ధంకాక సరిగ్గా పట్టించుకోలేదు. వారు ప్రతివారం మా దగ్గరకు వచ్చి ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం గమనించి వారు చెప్పేది అర్ధం చేసుకుని వారుచెప్పే విధంగానే మేము నడుచుకోవడానికి ప్రయత్నించాం. కోఆపరేటివ్ సొసైటీలో సభ్యత్వం పొంది పొదుపులు కూడా చేసుకున్నాము. డి.బి.ఆర్.సి. సంస్థవాళ్ళు ప్రభుత్వంతో మాట్లాడి మాకు వేరొకచోట స్థలాన్ని ఇప్పించారు. ఇళ్ళు /గుడిసెలు వేసుకోవడానికి డబ్బులు లేని పరిస్థితిలో కోఆపరేటివ్ లో పొదుపు చేసుకోవడం వల్ల మాకు గుడిసె వేసుకునేందుకు అవసరమయ్యే కర్రలకీ, పట్టాలకీ లోన్ ఇచ్చారు. అదే విధంగా సరుకు ఏరుకోవడానికి డి.బి.ఆర్.సి. సంస్థవారు రిక్షాను ఉచితంగా ఇచ్చారు. ఇప్పుడు నేను, నా భార్య చాలా ఆనందంగా ఉన్నాము.

# వేస్ట్ పిక్కర్ల అభివృద్ధికై తొలి అడుగు



డి.బి.ఆర్.సి. సహకారంతో ఆధార్ కార్డులు పొందిన వడ్డేశ్వరం వేస్ట్‌పిక్కర్లు

- ఫలిస్తున్న డి.బి.ఆర్.సి. ప్రయత్నాలు
- కదులుతున్న ప్రభుత్వ యంత్రాంగం
- చేతికందుతున్న గుర్తింపు కార్డులు

702 కటుంబాలు, 2293 మంది జనాభా గుంటూరు నగరంలోని చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్ల సంఖ్య ఇది. ప్రభుత్వాలు మారినా, సంక్షేమ పథకాలు అమలులో ఉన్నా, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ప్రజల వద్దకే వస్తున్నా వేస్ట్ పిక్కర్ల పేరు వింటే నేటికీ గుర్తొచ్చేది వారి చెత్త బ్రతుకులే. అయితే ఈ వేస్ట్ పిక్కర్ల జీవన పరిస్థితులలో మార్పు మరియు వీరి ఆర్థిక, సామాజిక అభివృద్ధికై డి.బి.ఆర్.సి. చేస్తున్న అలుపెరుగని కృషి చక్కని ఫలితాన్ని రాబడుతోంది. వేస్ట్ పిక్కర్ల కోసం డి.బి.ఆర్.సి. నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు (అవగాహన, ఉచిత వైద్య శిబిరాలు, కో–ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు, ప్రభుత్వ పథకాలను అందించడంలో సహకారం) వంటివి ప్రభుత్వ దృష్టికి వేస్ట్ పిక్కర్ల పరిస్థితులను తీసుకువెళ్ళడమేకాక వేస్ట్ పిక్కర్ల అభివృద్ధిలో ప్రభుత్వ పాత్రను గుర్తుచేస్తూ అధికారులను అప్రమత్తం అయ్యేలా చేస్తున్నాయి. అందుకు చక్కని ఉదాహరణే ఈ క్రింద సంఘటన...

నగరంలోని వేస్టు పిక్కర్లను చైతన్యవంతుల్ని చేయడంలో భాగంగా డి.బి.ఆర్.సి. నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో గుంటూరు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటి డైరక్టర్ మధుసూధనరావు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో వేస్ట్ పిక్కర్ల జీవన స్థితిగతులను వివరిస్తూ డి.బి.ఆర్.సి. అందజేసిన నివేదికలు మరియు పాల్గొన్న వేస్ట్ పిక్కర్లు వివరించిన సమస్యలు, ఇబ్బందులను గమనించిన ఆయన వేస్ట్ పిక్కర్లకు తన వంతు సహకారాన్ని అందించడంలో ముందుంటానని తెలియజేశారు. అన్నట్టుగానే డి.బి.ఆర్.సి. అందించిన నివేదికతోపాటు నగరంలోని వేస్ట్ పిక్కర్ల పరిస్థితిని వివరిస్తూ వేస్ట్ పిక్కర్లంతా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైనప్పటికీ ఆధార్, రేషన్ కార్డు, కాస్ట్ సర్టిఫికెట్ వంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో ఎటువంటి సహాయం పొందలేక నానాటికీ దుర్భరంగా జీవిస్తున్నారని, కావున వీరికోసం ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి గుర్తింపు కార్డులు అందించడానికి తగు ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టరుకు విన్నవించారు.



తెనాలి కొలకలూరు లోని దివ్యాంగుడైన వేస్ట్ పిక్కర్‌కు ఆధార్ కార్డును అందజేస్తున్న డి.బి.ఆర్.సి. ప్రతినిధి

వినతిప్రతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ డి.బి.ఆర్.సి. అందించిన నివేదికలోని వివరాలను సరిచూసేందుకు జిల్లా లోని వివిధ ప్రాంతాలలో సర్వే నిర్వహించారు. నివేదికలో డి.బి.ఆర్.సి. తెలిపిన వివరాలన్నీ వాస్తవాలని తేలడంతో నగరంలోని వేస్ట్ పిక్కర్ల కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి '0' ఖర్చుతో ఆధార్ లేని వారందరికి ఆధార్ కార్డులు మంజూరు చేయవలసిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక ఆధార్ అప్లికేషన్ ఫామ్ నందు అవసరమయ్యే ప్రభుత్వ అధికారి ధృవీకరణ సంతకం కూడా డిప్యూటి డైరక్టర్ మధుసూదనరావు గారే మాట్లాడి అడిషనల్ సోషల్ వేల్ఫేర్ ఆఫీసర్ చేత పెట్టించడం జరిగింది. ప్రస్తుతం గుంటూరు, తెనాలి లోని ఆధార్ లేని 525 మందికి ఆధార్ కార్డులకు దరఖాస్తులు పెట్టించి ఆధార్ కార్డులు రావడానికి డి.బి.ఆర్.సి. కృషి చేసింది. ఆధార్ కార్డులు వచ్చి వారితో రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్ అందించడం సులభతరం అవుతుందని, వారు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొంది మెరుగైన జీవన ప్రమాణాల్ని పొందుతారనే ఆకాంక్షలతో ముందుకు సాగుతోంది డి.బి.ఆర్.సి. ★

# వేస్ట్‌పిక్కర్లకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు



శిక్షణా కార్యక్రమంలో తన అనుభవాలను వివరిస్తున్న వేస్ట్ పిక్కర్ వై. హరికృష్ణ (వడ్డేశ్వరం)

**జీవనాధారం కోసం రోడ్లమీద, చెత్తకుండీలు, డంపింగ్ యార్డులు తదితర ప్రాంతాలలో చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్లకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గుంటూరు అరండల్‌పేటలోని హోటల్ జయ ఫార్చ్యూన్ నందు మార్చి 23 నుండి 25 వరకు మూడు రోజులపాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది.**

ఈ శిక్షణా కార్యక్రమంలో మెప్మా మిషన్ మేనేజర్ శ్రీనివాస్, సుజాత, శ్రీయా సంస్థ సి.ఇ.ఒ. అమరేంద్ర్, ఈ-అకాడమీ సీఈఒ డా॥ ఎ.వి. శ్రీలక్ష్మి, డీబీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్, ప్రాజక్టు కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, డీబీఆర్‌సీ రీసెర్చ్ అసోసియేట్ బి. రమణమూర్తి, తదితరులు పాల్గొని వేస్ట్ పిక్కర్లకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, చెత్త ఏరుకునే క్రమంలో రక్షణ పరికరాల వినియోగం మొ॥ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. మరియు వేస్ట్ పిక్కర్లకు అందుబాటులోని ప్రత్యామ్నాయ





ఈ- అకాడమీ సిఈఓ డా॥ ఎ.వి. శ్రీలక్ష్మి



మెప్మా మిషన్ మేనేజర్ శ్రీనివాస్

జీవనోపాధుల వివరాలను తెలియజేసి, ఔత్సాహికులైన వేస్ట్ పిక్కర్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల వైపు మరలేందుకు సహకరిస్తామని తెలియ జేయడం జరిగింది. అంతేకాక అసంఘటితంగా ఉన్న వేస్ట్ పిక్కర్లు ఐకమత్యంగా ఉండి గ్రూపులుగా ఏర్పడినట్లయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోడం సులభతరం అవుతుందని వివరించడం జరిగింది. కమ్యూనిటీ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళేందుకు సహకార సంఘాలు ఎంతగానో ఉపయోగపడతాయని కాబట్టి వేస్ట్‌పిక్కర్లు సహకార సంఘాలలో సభ్యులుగా చేరేందుకు ముందుండాలని సూచించడం జరిగింది.

ఈ శిక్షణా తరగతులలో డీబీఆర్‌సీ ప్రతినిధులు వడ్డే రవితేజ, బందెల రమేష్, జూలపల్లి మంజుల, గంజి ఝాన్సీరాణి, బలే సురేష్ మరియు గుంటూరు, తెనాలి, విజయవాడ, ఏలూరు నుండి వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు. *

# సఫాయి కర్మచారి ప్రతినిధులకు నాయకత్వ లక్షణాలపై శిక్షణా శిబిరం




శిక్షణా శిబిరం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి రుగ్మందరావు

**నగరంలోని వేస్ట్ పిక్కర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకుని లబ్ది పొందడంలో తగిన సహకారం అందిస్తానని జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి రుగ్మందరావు హామీ ఇచ్చారు.**

జనవరి 12, 2021 విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో సఫాయి కర్మచారి ప్రతినిధులకు నాయకత్వ లక్షణాలపై నిర్వహించిన శిక్షణా శిబిరం ప్రారంభ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అర్హులైనప్పటికీ అభివృద్ధి ఫలాలను అందుకోలేక నేటికీ దుర్భరంగా జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ అధికారులుగా ఎప్పటికీ అండగా ఉంటామని, వారి జీవన ప్రమాణాల అభివృద్ధికై కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి. వంటి సంస్థలకు సహకరిస్తామని తెలియజేశారు.

ప్రభుత్వం మరియు స్వచ్ఛంధ సంస్థలు అందిస్తున్న సేవల్ని వేస్ట్‌పిక్కర్లు వినియోగించుకోవాలని, కమ్యూనిటీ అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారానికై నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిల ుపునిచ్చారు.

'మెప్మా' సి.ఒ., జ్యోతి మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్ల సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు కమ్యూనిటీకి బలమైన నాయకత్వం అవసరమని అన్నారు. ఎప్పుడూ ఎవరో వస్తారు..సాయం చేస్తారు అనే ఆలోచనా విధానం విడిచి మనలో నుండి కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పడే నాయకులు తయారవ్వాలని కోరారు. స్త్రీలు పురుషులకి ఏమాత్రం తక్కువకాదని, ఇంకా చెప్పాలంటే పురుషుల కంటే చక్కగా స్త్రీలు కమ్యూనిటీని శక్తివంతంగా నడిపించగలరని వివరించారు. కమ్యూనిటీ సమస్యల ను వినిపించేందుకు మహిళలు నాయకులుగా మారి ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

డి.బి.ఆర్.సి. ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్ల అభివృద్ధిలో లోపాలకు బాల్య వివాహాలు కూడా ఒక కారణమని, చిన్నతనంలోనే పెళ్ళిళ్ళు కావడంతో తెలిసి తెలియని వయసులో కుటుంబ భారం మోయలేక ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేస్ట్ పిక్కర్స్ కమ్యూనిటీ నాయకులుగా ఎదగాలనుకునేవారు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేసేందుకు ముందుండాలని పిలుపునిచ్చారు.

రీసెర్చ్ అసోసియేట్ రమణమూర్తి మాట్లాడుతూ కమ్యూనిటీ అభివృద్ధిలో పొదుపు ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. తమ కటుంబాలలో అభివృద్ధిని చూసేందుకు వేస్ట్ పిక్కర్లంతా తప్పనిసరిగా పొదుపు అలవాటు చేసుకోవాలని, కోఆపరేటివ్ సొసైటీలో సభ్యుల ుగా చేరి ఐకమత్యంతో ముందుకు వెళ్ళాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఏవిధంగా ఉండాలి? కమ్యూనిటీ సమస్యలను ఏవిధంగా గుర్తించాలి? అధికారుల దృష్టికి కమ్యూనిటీ సమస్యలను ఏవిధంగా తీసుకువెళ్ళాలి అనేవి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. కృష్ణా జిల్లా జిల్లా కోఆర్డినేటర్ పిల్లి రమాదేవి, సిటీ కోఆర్డినేటర్ జి. ఝాన్సీరాణి, వై.సి.ఎన్. మూర్తి మరియు 53 మంది మహిళా వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు. *


నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్



# వేస్ట్ పిక్కర్ల సహకార సంఘం విధివిధానాలపై పాలకవర్గ సభ్యులకు శిక్షణ

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్ల సహకార సహాయక పొదుపు మరియు పరపతి సంఘం యొక్క పాలకవర్గ సభ్యులకు సహకార సంఘం యొక్క విధివిధానాలపై అవగాహన కల్పించేందుకు మార్చి 20, 2021న విజయవాడ ప్రెస్ క్లబ్ నందు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.**

ఈ శిక్షణా కార్యక్రమంలో గుంటూరు సహకార సంఘ పాల కవర్గ సభ్యులతో పాటుగా విజయవాడలో రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేసుకున్న సహకార సంఘ సభ్యులు కూడా పాల్గొన్నారు.

గుంటూరు వేస్ట్ పిక్కర్స్ సహకార సంఘం సిఇవో చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ నేటికీ సమాజంలో ఛీత్కరింపులు, వివక్ష, అసమానతలు ఎదుర్కొంటున్న వేస్ట్ పిక్కర్ల జీవితాలలో సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధిని సాధించడం ఈ సహకార సంఘాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు. వేస్ట్ పిక్కర్లు అన్ని విధాలుగా అభివృద్ధిని సాధించేందుకు ఈ సహకార సంఘాలు ఉపయోగపడతాయని తెలియజేశారు. సహకార సంఘంలో పాలకవర్గ సభ్యులుగా ఉన్నవారు సహకార సంఘం యొక్క అభివృద్ధికి కృషి చేయాలని, అదేవిధంగా తోటి వేస్ట్ పిక్కర్లు సంఘంలో సభ్యత్వం పొంది సహకార సంఘం యొక్క ఉపయోగాలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు.

గుంటూరు సహకార సంఘం సూపర్‌వైజర్ బందెల రమేష్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్ సహకార సంఘంలో సభ్యత్వం పొందేందుకు ఉండవలసిన అర్హతలు మరియు సభ్యత్వం పొందడం వలన కలిగే లాభాలను వివరించడం జరిగింది.

డి.బి.ఆర్.సి. కృష్ణాజిల్లా కో-ఆర్డినేటర్ పి. రమాదేవి మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్ల జీవితాలలో మార్పుకోసం సహకార సంఘాలను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని అభిప్రాయపడ్డారు. ఆమె మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు చాలీచాలని సంపాదనతో ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సందర్భాలలో డబ్బు సమయానికి లభించక వడ్డీ వ్యాపారస్థుల వద్ద నుండి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకుని సమయానికి తిరిగి కట్టలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి ఇబ్బందుల నుండి బయటపడటానికి ప్రతి వేస్ట్ పిక్కర్ సహకార సంఘంలో సభ్యత్వం తీసుకుని తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడానికి అర్హత ఉన్న వారిచేత దరఖాస్తులు పెట్టించి మంజూరయ్యేలా కృషి చేయడంలో కోఆపరేటివ్ సొసైటి సహకరిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కోఆపరేటివ్ సూపర్‌వైజర్ వై. సి.ఎన్. మూర్తి, సిటీ కోఆర్డినేటర్లు వి. రవితేజ, జి. ఝాన్సీ, గుంటూరు, విజయవాడలలోని వేస్ట్ పిక్కర్ల సహకార సంఘానికి పాలకవర్గ సభ్యులుగా ఉన్న 33 మంది వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు. *

# సఫాయి కర్మచారుల సేవలు అమూల్యం

**సఫాయి కర్మచారుల సేవలు అమూల్యమైనవని గుంటూరు జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి. మనోరంజని అభివర్ణించారు. దళిత, బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టిన సఫాయి కర్మచారుల చైతన్య యాత్రను ఫిబ్రవరి 22, 2021న గుంటూరులోని స్వశక్తి భవనాల సముదాయంలో ఆమె జెండా ఊపి ప్రారంభించారు.**



చైతన్యయాత్ర ప్రారంభిస్తున్న
బి. మనోరంజని మహిళా శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్



చైతన్యయాత్రలో భాగంగా రత్నాల చెరువు, మంగళగిరి లోని వేస్ట్ పిక్కర్లకు అవగాహన డి.బి.ఆర్.సి. కార్యకర్తలు



కృష్ణలంక, విజయవాడ



యడ్ల లింగయ్య కాలనీ, తెనాలి

అనంతరం ఆమె మాట్లాడుతూ నిరక్షరాస్యత, అపరిశుభ్ర వృత్తుల్లో జీవిస్తున్న సఫాయి కర్మచారుల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని అర్హులైన అందరికీ అందజేస్తామని అన్నారు. సఫాయి కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పోషకాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను తెలియజేసి వారిని చైతన్యపరచాలని ఆమె కోరారు.

డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సఫాయి కర్మచారులకు అవగాహన కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకునేలా చూస్తామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని తెలియజేసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చదివించేలా అవగాహన కల్పిస్తామని చెప్పారు.

అనంతరం డిబిఆర్‌సి ప్రతినిధులు సఫాయి కర్మచారుల నివాస ప్రాంతాలకు వెళ్ళి చైతన్యయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేస్ట్‌పిక్కర్లకు ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడం జరిగింది. అందరూ పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రత మరియు చేతుల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని తెలియజేయడం జరిగింది. రోజూ సమయానికి భోజనం తింటూ తక్కువ ధరలలో అందుబాటులో ఉండే జామకాయ, అరటిపండు, రాగిజావ, ఆకుకూరలు వంటి పౌష్టికాహారం తీసుకోవలసిందిగా సూచించడం జరిగింది. ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలని మరియు త్రాగునీటిని కూడా కాచి వడకట్టి త్రాగడం వలన సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని సూచించడం జరిగింది.

గర్భిణులు, బాలింతలు స్థానిక ఆశా వర్కర్ల ద్వారా ఏఎన్ఎంను సంప్రదించి వివరాలు నమోదు చేయించుకొని, అంగన్‌వాడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని (గడ్లు, పాలు చిక్కీలు, మరియు పప్పు ధాన్యాలు మొ॥) వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ఇంటివద్ద ప్రసవాలు శ్రేయస్కరం కాదు కాబట్టి వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకుని, టీకాలు వేయించుకుని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకోవాలని సూచించడం జరిగింది.

మరియు చిన్నతనంలోనే పెళ్ళిళ్ళు చేయడం వలన ఆడ పిల్లల్ని మానసికంగా, శారీరకంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. ఆడపిల్లలను ఒత్తిడికి గురిచేస్తూ, వారి అభివృద్ధికి ఆటంకంగా ఉన్న బాల్య వివాహాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని వీడియో డాక్యుమెంటరీ ద్వారా వివరించడం జరిగింది. అంతేకాక బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలతోపాటుగా బాల్య వివాహాలను జరిపించడం, జరిగేందుకు ప్రోత్సహించడం వంటి పనులు చేయడం వలన కలిగే శిక్షలను కూడా వివరంగా తెలియజేయడం జరిగింది.

ఫిబ్రవరి 22 నుండి 28, 2021 వరకు గుంటూరు, తెనాలి, విజయవాడలలోని వేస్ట్ పిక్కర్లు నివాసముంటున్న 31 ప్రాంతాలలో ఈ చైతన్యయాత్ర సాగింది. ఈ కార్యక్రమం ద్వారా 815 మంది వేస్టు పిక్కర్ల కుటుంబాలను చైతన్యం చేయడం జరిగింది. ✶

## దివ్యాంగులకు తోడ్పాటు నందించే కార్యక్రమంలో భాగంగా
# ఉచితంగా మోటారు వాహనాల పంపిణీ నిమిత్తం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 22, 2021న జారీ చేసిన జీ.వో.యం.యస్.నం. 10 లోని ముఖ్యాంశాలు

### జీ.వో.యం.యస్.నం. 10 ఉద్దేశ్యం:

అంగవైకల్యం కలిగిన వ్యక్తులు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించడానికి మరియు వారి ఆర్థిక సామర్థ్యాన్ని పెంచడానికి వీలు కల్పించేందుకు 100 శాతం సబ్సిడీతో మోటారు (రెట్రోఫిటెడ్) వాహనాలను అందజేయడం.

### టార్గెట్ గ్రూపు:

**18 నుండి 45 సం॥ల వయసు కలిగి (కీళ్ళ సంబంధిత వైకల్యం కలిగి) ఒకటి లేదా రెండు కాళ్ళు పనిచేయని (70%, అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగిన) మరియు డ్రైవింగ్ లైసెన్సు కలిగిన క్రింది వ్యక్తులు**

**1. గ్రాడ్యుయేషన్ మరియు ఉన్నత విద్యా కోర్సులు చదువుతున్న బోనఫైడ్ విద్యార్థులు.**

**2. 10వ తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధి కలిగిన లేదా వ్యవసాయ, అనుబంధ పనులు లేదా కూలీ / జీతానికి ఎక్కడైనా ఒక సంవత్సరం పాటు పనిచేసిన అనుభవం కలిగినవారు.**

### అర్హతలు:

1. కుటుంబ వార్షిక ఆదాయం 3,00,000/- రూ॥లకు మించకూడదు.

2. మోటారు వాహన చట్టం ప్రకారం ప్రభుత్వం అందించే వాహనాన్ని నడపడానికి పథకానికి ఎంపిక చేసిన తేదీ నుండి రెండు నెలల్లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు పొందాలి.

3. అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ నివాసి అయిఉండాలి.

4. అభ్యర్థి ఇంతకు ముందుగా ప్రభుత్వం, ప్రభుత్వ / ప్రైవేట్ ఏజెన్సీ మరియు ఏ ఇతర సంస్థల ద్వారా మోటారు వాహనాలను పొందనివారై ఉండాలి. మరియు అభ్యర్థులకు ఏవిధమైన మోటారు వాహనాలు (ద్విచక్ర / మూడు / నాలుగు చక్రాల వాహనాలు) ఉండకూడదు.

5. ఒక అభ్యర్థి రాష్ట్రంలోని తన నివాస స్థలానికి చెందిన జిల్లా నుండి ఒక్కసారి మాత్రమే దరఖాస్తు చేసుకోగలరు.

6. అభ్యర్థి (అతడు / ఆమె) తమ జీవితకాలంలో కేవలం ఒకసారి మాత్రమే మోటారు వాహనాన్ని పొందగలరు.

7. ఎటువంటి సహాయం అవసరం లేకుండా నడవగలిగే దివ్యాంగులు మాత్రమే ఈ పథకానికి అనర్హులు.

### దరఖాస్తు చేసుకునే విధానం:

1. ఆంధ్రప్రదేశ్ భిన్న సామర్థ్యం గల మరియు సీనియర్ సిటిజన్స్ సహాయ సంస్థ, మేనేజింగ్ డైరెక్టర్ అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతూ నోటిఫికేషన్ జారీ చేస్తారు.

2. ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయి.

3. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు క్రింది ధృవీకరణ పత్రాలను జతపరచవలసి ఉంటుంది.

- జిల్లా మెడికల్ బోర్డు / SADAREM జారీ చేసిన అంగవైకల్య ధృవీకరణ పత్రం
- ఆధార్ కార్డు
- S.S.C. సర్టిఫికెట్
- ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రం
- పాస్‌పోర్టు సైజ్ ఫొటో
- ఆదాయ ధృవీకరణ పత్రం
- విద్యార్థి వర్గం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు చదువుకుంటున్న సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికెట్
- స్థానిక MPDO/ మున్సిపల్ కమిషనర్ నుండి స్వయం ఉపాధి ధృవీకరణ పత్రం (స్వయం ఉపాధి ఉన్నట్లయితే)
- వైకల్యం ఉన్నవారికి ఉద్దేశించిన ఏదైనా ప్రయోజనాన్ని మోసపూరితంగా వినియోగించుకున్నట్లు రుజువైతే శిక్షను స్వీకరించేందుకు సెల్ఫ్ డిక్లరేషన్.

# మహిళా రక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమాలు

**భారత రాజ్యాంగంలోని రాజ్యాంగ పీఠిక, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కుల ద్వారా దేశ ప్రజలందరికీ కుల, మత, జాతి, లింగ వివక్ష లేకుండా సమాన హక్కులు కల్పించుట ద్వారా దేశంలో మహిళాభివృద్ధికి తొలి అడుగు పడింది.** భారత రాజ్యాంగం మహిళలకు సమానత్వం అందించడమే కాక, మహిళలు ఎదుర్కొంటున్న దాడులు, అఘాయిత్యాలు, వివక్ష మరియు హింస నుండి రక్షణ కల్పించేందుకు మహిళల కోసం కొన్ని ప్రత్యేక రక్షణ చట్టాలను రూపొందించారు. అయితే రక్షణ చట్టాలపై మహిళలకు సరైన అవగాహన లేకపోవడం మరియు చట్టాల అమలులోని లోపాల కారణంగా నేటికీ ఎంతోమంది మహిళలు, బాలికలు అన్యాయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మహిళల హక్కుల కోసం వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న స్థానిక మహిళా నాయకులను, కార్యకర్తలను గుర్తించి వారికి చట్టాలపై అవగాహనను కల్పించే ప్రయత్నంలో భాగంగా డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఒక రోజు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

**శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు క్రింది చట్టాలపై ప్రాథమిక శిక్షణను పొందారు**

- బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006
- గృహ హింస చట్టం, 2005
- వరకట్న నిషేధ చట్టం, 1961
- పని ప్రదేశంలో మహిళలపై వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కార చట్టం, 2013
- మహిళల అసభ్య ప్రాతినిధ్య నిషేధ చట్టం, 1986
- ది ఈక్వల్ రెమ్యూనరేషన్ ఆక్ట్, 1996
- మెటర్నిటీ బెనిఫిట్ ఆక్ట్, 1961
- లింగ నిర్ధారణ (రద్దు) చట్టం, 1991
- ఆంధ్రప్రదేశ్ దిశ చట్టం, 2020




**విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన మహిళా ప్రతినిధులు**




ఏలూరులోని లేడీస్ క్లబ్ నందు నిర్వహించిన **శిక్షణా కార్యక్రమంలో** మాట్లాడుతున్న **ఎస్. జ్యోతి.** వేదికపై **సి.హెచ్. అనిల్‌కుమార్, రాజేంద్రప్రసాద్** (ఉమెన్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఆఫీసర్), **జి. జాన్‌కెన్నడి, గోసాల ఝాన్సీరాణి, బి.సురేష్** తదితరులు



నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




గుంటూరు జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన మహిళా ప్రతినిధులు

మొదలైన చట్టాలను గూర్చి వివరించి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి పడే శిక్షలను గూర్చి వివరించడం జరిగింది. అంతేకాక మహిళా రక్షణ చట్టాలపై ప్రతి ఒక్క మహిళకు అవగాహన ఎంతో ముఖ్యం కనుక శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తాము తెలుసుకున్న రక్షణ చట్టాలను తోటి మహిళలకు వివరించి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ రక్షణ చట్టాలను వినియోగించుకునేలా తొడ్పడాలని కోరడం జరిగింది.

గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి మరియు ప్రకాశం జిల్లాలలో నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమాలలో స్థానిక అధికారులు, మహిళలు పాల్గొని మహిళా రక్షణ చట్టాలను గూర్చి తెలుసుకోవడం జరిగింది. *




ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్ నందు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం

## డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







వైఎస్సార్ కాలనీ, విజయవాడ

# బాలికలకు విద్య, ఆరోగ్యం, అభివృద్ధి, భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**తరతరాలుగా స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష, అసమానతలలో మార్పు మచ్చుకైనా కానరావడం లేదు. నేటికీ ఆడపిల్ల పుట్టిందంటే భయంతో వణికిపోతున్న కుటుంబాలెన్నో.** పుట్టింది ఆడపిల్ల అని తెలియగానే పురిట్లోనే చంపేస్తున్న కర్కశులు కొందరైతే, ఆడపిల్లల్ని రోజూ బాధిస్తూ, చిన్నచూపు చూస్తూ బ్రతక నిస్తున్నవారు మరికొందరు. ఫలితంగా బాల బాలికల లింగనిష్పత్తి నానాటికీ క్షీణిస్తూనే ఉంది. ఈ పరిస్థితిలో మార్పుకై 2008లో మినిస్ట్రీ ఆఫ్ ఉమెన్ అండ్ ఛైల్డ్ డెవలప్‌మెంట్ శాఖ దేశంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలను ఎత్తిచూపేందుకు, ఆడ పిల్లల హక్కులను గూర్చి అవగాహన కల్పించేందుకు జనవరి 24ను జాతీయ బాలికా దినోత్సవంగా ప్రకటించింది.

ఆడపిల్ల పుట్టిందంటే కుటుంబానికి బారం కాదుగానీ ఆడపిల్ల కుటుంబ భవిష్యత్తుకు భరోసా అని తెలియజేస్తూ...అందుకోసం బాలికలకు సరైన విద్య, ఆరోగ్యం అందించడం మరియు బాలికల అభివృద్ధి, భద్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలంటూ డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలలోని పలు ప్రాంతాలలో జాతీయ బాలికా దినోత్సవం 2021 సందర్భంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బాలికలు, మహిళలకు గల హక్కులు మరియు రక్షణ చట్టాలను వివరించడం జరిగింది. మహిళలు, బాలికలు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి మరియు


నందులపేట, తెనాలి


పెదపాడు, పశ్చిమగోదావరి జిల్లా

రక్షణ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నియంత్రణకై కృషిచేస్తూ బాలికలను చదివించి, వారి ఉన్నత భవిష్యత్తుకై సహకరించాలని పిలుపునివ్వడం జరిగింది. ✶


ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## మహిళల అభివృద్ధికి విద్య, ఆరోగ్యం ఎంతో ముఖ్యం – శ్రీనివాసరావు, మండల విద్యాధికారి



**డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయ సాధనకు కృషి చేస్తున్న డి.బి.ఆర్.సి. సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు. జనవరి 8, 2021 గుంటూరు జిల్లా సత్తెనపల్లి లోని ఎమ్.డి.ఒ. కార్యాలయం నందు నిర్వహించిన దళిత గిరిజన మహిళల సంక్షేమం, అభివృద్ధి, రక్షణపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**

విద్య, ఆరోగ్యం, మానవ అభివృద్ధి సూచికలలో ముఖ్యమైనప్పటికీ నేటికీ దళిత కుటుంబాలలో విద్య మరియు ఆరోగ్యానికి ఉన్న ప్రాధాన్యం నామమాత్రంగానే ఉందని ఈ పరిస్థితుల్లో ఖచ్చితమైన మార్పు అవసరమని అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాల అభివృద్ధి అక్షరాస్యతతోనే సాధ్యమన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న గోరుముద్ద మొ॥ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అంతేకాక చిన్నతనంలోనే బాల్య వివాహాలు జరిపించడం వల్ల ఎంతో మంది ఆడపిల్లలు మానసికంగా, శారీరకంగా ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కుటుంబ వ్యవస్థ దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి చిన్నతనంలోనే ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయకుండా వారిని కూడా చక్కగా చదువుకునేలా ప్రోత్సహించి, వారి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ఎమ్.డి.ఒ. సి.హెచ్. బసవకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాల పేరిట అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని, లబ్ధిపొందే క్రమంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

సిడిపిఒ కృష్ణకుమారి మాట్లాడుతూ గర్భవతులు మరియు పాలిచ్చే తల్లులు ప్రభుత్వం అంగన్‌వాడీ ద్వారా అందిస్తున్న పోషక ఆహార పదార్థాలను సమయానికి తీసుకుంటూ చక్కగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.

మెప్మా ఆర్‌పి పూర్ణకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు అందిస్తున్న 10,000/–ల రుణాలను గురించి వివరించారు. మెప్మా ద్వారా ఔత్సాహితులైన స్త్రీ, పురుషులను గ్రూపులుగా చేసి ఆర్థిక సహకారం అందిస్తామని తెలియజేశారు.

కమ్యూనిటీ మొబిలైజర్ మేడే వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప ఆర్.పి. ఈశ్వరి, వాలంటీర్ ఆండాలు తదితరులు పాల్గొన్నారు. *

## మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి – ఎస్. సరళ, జిల్లా లీగల్ కౌన్సిలర్




**మహిళలు వారి హక్కులను తెలుసుకొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి చెందాలని, మహిళా చట్టాలపై అవగాహన కలిగి వుండాలని జిల్లా లీగల్ కౌన్సిలర్ ఎస్. సరళ అన్నారు.** జనవరి 16, 2021న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఒంగోలు బాలాజీ నగర్‌లో నిర్వహించబడిన దళిత గిరిజన మహిళా సంక్షేమం, అభివృద్ధి రక్షణపై సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళల సాధికారత విద్య ద్వారానే సాధ్యమని, కాబట్టి ఎటువంటి వివక్ష లేకుండా బాలికలను చదువువైపు ప్రోత్సహించాలని కోరారు.

డి.బి.ఆర్.సి. ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు ఉపయోగించుకుని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

డి.బి.ఆర్.సి. రీసెర్చ్ అసిస్టెంట్ బి. రమణమూర్తి మాట్లాడుతూ బాల బాలికల విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి కె. శేఖర్ మాట్లాడుతూ బాల బాలికల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు వారి అభివృద్ధి కొరకు ఉపయోగపడతాయని తెలియజేశారు.

సిటి కోఆర్డినేటర్ దుర్గాభవాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ డి. కోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గ ప్రతినిధులు, సుబ్బారావు, కె. గోపీకృష్ణ, జి. బ్లెస్సీ, 30 మంది మహిళలు పాల్గొన్నారు. *

## విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి - జీ.వీ. సత్యనారాయణ, ఎంపీడీఓ




**ప్రభుత్వం అందిస్తున్న విద్యాహక్కు చట్టం ద్వారా కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అభ్యసించవచ్చని ఎంపీడీవో జీవీ సత్యనారాయణ పేర్కొన్నారు.**

దళిత బహుజన రిసోర్స్ (డీబీఆర్సీ) ఆధ్వర్యంలో మార్చి 23న మండల పరిషత్ కార్యాలయ సమావేశపుహాలులో సంక్షేమం, అభివృద్ధి, రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. డీబీఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎం.పి.డి.ఒ. మాట్లాడుతూ ప్రభుత్వం పేదప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీబీఆర్సీ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా హక్కులు, అవకాశాలు, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వారి అభ్యున్నతికే ఖర్చు చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ రఘుపతిరావు, ఐకేపీ ఏపీఎం కృపావేణి, ఏవో బసవకుమారి, మేడే వెంకటరమణ, షేక్ ఫాతిమా, మహిళలు పాల్గొన్నారు. ✶

## మహిళలు విద్యావంతులైనప్పుడే మహిళా సాధికారత సాధ్యమగును - కె. ఫణి రాజకుమారి, సి.డి.పి.ఒ., తాళ్ళూరు




**మహిళల సాధికారత విద్యతోనే సాధ్యమని కాబట్టి మహిళలంతా విద్యావంతులవ్వాలని కోరారు తాళ్ళూరు స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి కె. ఫణి రాజకుమారి.**

మార్చి 22న ప్రకాశం జిల్లా దర్శిలో ఏపీటీఎఫ్ సమావేశం హాలు నందు డీబీఆర్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్షేమ, అభివృద్ధి, రక్షణపై ప్రభుత్వ అధికారులు మరియు ఎస్సీ, ఎస్టీ మహిళలకు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలు సంక్షేమం, అభివృద్ధి, రక్షణ మొదలైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకునేందుకు ముందుండాలని సూచించారు.

దర్శి మండల తహశీల్దార్ డి.వి.బి. వరకుమార్ మాట్లాడుతూ మహిళలకు సమాజం పట్ల, వారి హక్కుల పట్ల సరైన అవగాహన ఉండాలంటే చదువు ఎంతో ప్రాముఖ్యం అన్నారు. బాలబాలికలను వివక్షత లేకుండా తల్లిదండ్రులు అన్ని విషయాలలో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.

దర్శి పోలీస్ స్టేషన్ ఎ.ఎస్సై. సాయిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణకై అన్నివిధాలా జాగ్రత్తలు తీసుకుంటుందని, అందరూ దిశాఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అత్యవసన పరిస్థితులలో బయటకు వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రకాశం జిల్లా ఛైర్మన్ గురజాల రాజేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు పురుషులకంటే ఏమాత్రం తక్కువకాదని ప్రతి మహిళా గుర్తుంచుకుని సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా పోరాడగలిగే తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

డీబీఆర్సీ ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీబీఆర్సీ ప్రతినిధులు జి. నాగమణి కె. దుర్గాభవాని, జి. బ్లెస్సీ, స్థానిక అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు. ✶

## మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

- సత్యనారాయణ,
దిశ పోలీస్ స్టేషన్, డి.ఎస్.పి., ఏలూరు




**నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు అనేకం అయినప్పటికీ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా డి.ఎస్.పి. సత్యనారాయణ మార్చి 23, 2021న ఏలూరు లేడీస్‌క్లబ్ నందు డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబం, ఉద్యోగం, వ్యాపారం వంటి అన్ని రంగాలలో ఉన్నత స్థానాలలో ఉండేందుకు పోటీపడాలని, అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు.**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణకై దిశ, పోక్సో వంటి చట్టాలను తీసుకువచ్చిందని, కాబట్టి మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ధైర్యంగా సమస్య పరిష్కారానికై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలకై అనేక కార్యక్రమాలు రూపొందించి అమలుచేస్తోందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష, అసమానతలు, హింస వంటి సమస్యల నుండి వారిని సంరక్షించేందుకు మహిళా రక్షణ చట్టాల ద్వారా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు.

అడ్వకేట్ ఎమ్. అజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను గూర్చిన సరైన అవగాహన లేకపోవడం వలననే నేటికీ మహిళలు అనేక రంగాలలో వెనుకబడి ఉన్నారని అన్నారు. మహిళలు ఇంటికి, వంటింటికే పరిమితం అన్న భావనను విడిచిపెట్టి సమాజంలో చుట్టూ జరుగుతున్న విషయాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

డీబీఆర్‌సీ పశ్చిమ గోదావరి జిల్లా కోఆర్డినేటర్ సింగవరపు జ్యోతి అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. *

## మహిళలు చైతన్యంతో ముందుకు సాగాలి

- చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్
డీబీఆర్‌సీ ప్రోగ్రాం కోఆర్డినేటర్

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రక్షణ చట్టాలను వినియోగించుకునేందుకు మహిళలు చైతన్యవంతులు కావాలని డీబీఆర్‌సీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ అన్నారు.**




మార్చి 20, 2021న విజయవాడ ప్రెస్‌క్లబ్ నందు డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాలంటే వారి చిన్ననాటినుండే సరైన ప్రోత్సాహం అందించాలని అన్నారు. కాబట్టి బాల బాలికలను వివక్షత లేకుండా తల్లిదండ్రులు అన్ని విషయాలలో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.

డీబీఆర్‌సీ కృష్ణా జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, అవకాశాలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు పురుషుల కంటే ఏమాత్రం తక్కువకాదని ప్రతి మహిళా గుర్తుంచుకుని సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా పోరాడగలిగే తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్‌సీ సిటీ కోర్డినేటర్ జి. ఝాన్సీ, కోఆపరేటివ్ సూపర్‌వైజర్ వై.సి.ఎన్.మూర్తి, స్థానిక కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. *

# మహిళల సంక్షేమం అభివృద్ధి రక్షణపై సదస్సు




**మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవడంలో ముందుండాలని స్త్రీ-శిశు సంక్షేమశాఖ తూర్పు గంగవరం సెక్టార్ సూపర్‌వైజర్ యం. హైమవతి సూచించారు. ఫిబ్రవరి 25, 2021న దళిత గిరిజన మహిళల సంక్షేమం, అభివృద్ధి, రక్షణపై ప్రకాశం జిల్లా తాళ్లూరులో నిర్వహించబడిన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు.**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో వైఎస్సార్ పోషణ పథకం ద్వారా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రీ స్కూల్ ద్వారా పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చెప్పడం జరుగుతున్నదని, క్రమం తప్పకుండా పిల్లల్ని అంగన్‌వాడీ సెంటర్‌లకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు వారి గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలియజేశారు. కమ్యూనిటీ మొబిలైజర్ గుంటూరు నాగమణి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గురజాల రాజేశ్వరరావు (దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా ఛైర్మన్), దార్ల కోటేశ్వరరావు (డి.బి.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్), ఎమ్. రామకృష్ణారెడ్డి, ఎన్. రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సదస్సు అనంతరం రిలయెన్స్ ఫౌండేషన్‌వారి ఫేస్ మాస్కులను పంపిణీ చేసి కరోనా వైరస్‌ల బారినుండి కాపాడుకునేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల ను వివరించారు. *

# మహిళల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమము

**కుటుంబంలో ఒక స్త్రీ ఆరోగ్యంగా ఉంటే తన కుటుంబాన్నంతటిని అన్ని విషయాలలో చక్కగా సంరక్షించగలుగుతుంది కాబట్టి మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు, సమాజానికి మహాభాగ్యం అని ఒంగోలు మహిళా పోలీసు ప్రభావతి అభివర్ణించారు.**

మార్చి 15, 2021న ఒంగోలు బాలాజీనగర్‌లో నిర్వహించిన మహిళలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సులలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ నిత్యం ఇంటి పనులు, కుటుంబ అవసరాలు అంటూ తీరిక లేకుండా పనిచేసే మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరముందన్నారు. సమయానికి సరైన పోషకాహారం, సరిపడా నిద్రకు తగినంత సమయం కేటాయించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రభాం చూపుతుంది కనుక పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని దానితోపాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు.

స్థానిక అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని (గుడ్లు, పాలు, పప్పుధాన్యాలు మొ॥) వినియోగించుకోవాలని సూచించారు. ఇంటివద్ద ప్రసవాలు సురక్షితం కాదు కనుక అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకుని ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందుకోవాలని కోరారు.




గర్భిణులు వైద్యుల పర్యవేక్షణతో సమయానుసారంగా పరీక్షలు చేయించుకుని, టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు.

డి.బి.ఆర్.సి. ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ దుర్గాభవాని ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో స్థానిక వాల ంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు మరియు 32 మంది మహిళలు పాల్గొన్నారు. *



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు

**నేటి సమాజంలో అణచివేత, వివక్షకు గురిఅవుతున్న మహిళలు అభివృద్ధి వైపు పయనించేందుకు విద్యే సరైన ఆయుధమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలలో వివరించడం జరిగింది. మహిళలు అన్ని రంగాలలో ముందుండి సమాజంలో గౌరవ మర్యాదలు, గుర్తింపు పొందేందుకు చదువు ప్రధానమని తెలియజేస్తూ బాలికా విద్యను ప్రోత్సహించవల సిందిగా కోరడం జరిగింది.**

మహిళల రక్షణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రక్షణ చట్టాలను గూర్చి వివరించి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనప్పుడు ధైర్యంగా పోరాడాలని సూచించడం జరిగింది. మహిళలు అంటే వంటింటికే పరిమితం అన్న భావనను విడిచిపెట్టి పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని కోరడం జరిగింది. నాయకత్వ లక్షణాలను సైతం పెంపొందించుకోవాలని కోరడం జరిగింది. మహిళల సంక్షేమం, అభివృద్ధి మరియు రక్షణకై పోరాటం చేసి సాధించిన హక్కులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటూ అందుకు కారణమైన నాయకుల స్ఫూర్తిని కొనసాగిస్తూ వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించేవారిగా మహిళలు ఎదగాలని వివరించడం జరిగింది.

నందిగామ (సత్తెనపల్లి), వడ్డేశ్వరం, స్వర్ణభారతినగర్ (గుంటూరు), కొలకలూరు (తెనాలి), చామంతిపూడి (ప్రకాశం) ప్రాంతాలలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాలలో డి.బి.ఆర్.సి. ప్రతినిధులు, స్థానిక సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక అధికారులు మరియు మహిళలు పాల్గొన్నారు. *



స్వర్ణభారతినగర్, గుంటూరు



సుద్దపల్లిడొంక, గుంటూరు



సత్తెనపల్లి

దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



# క్షేత్రస్థాయి మహి

రాష్ట్ర స





## నాయకత్వ శక్తి సామర్థ్యాలు మహిళలకు ప్రకృతి ప్రసాదించిన సహజ లక్షణాలు

**– ప్రొఫెసర్, చల్లపల్లి స్వరూపరాణి**

నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలవైపు ఆలోచించకుండా వ్యంగ్యమైన సామెతలు, సూక్తులు, మూఢ నమ్మకాల ప్రస్తావనతో మహిళల ను అవమానించడం బాధాకరం అని నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి అన్నారు. మార్చి 6, 2021న విజయవాడ హోటల్ ఐలాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మూడనమ్మకాలే మహిళల అభివృద్ధికి అవరోధాలుగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఎన్నో అవరోధాలను ఎదుర్కొని క్షేత్రస్థాయిలో మహిళల సమస్యలపై పోరాటం సాగించి విజయం సాధించిన మహిళా నాయకుల స్ఫూర్తిని కొనసాగించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళల అభివృద్ధి నిర్ణయాధికారంలో భాగస్వామ్యం పొందడం ద్వారా మాత్రమే సాధ్యమని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. ★

## మహిళలు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**– న్యాయవాది, బి.ఎం. లీలాకుమారి**

హైకోర్టు న్యాయవాది బి.ఎం. లీలాకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం మనందరం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం ఎంతోమంది మహిళా నాయకుల కృషి అని, అటువంటి పోరాట స్ఫూర్తిని మహిళల అభివృద్ధి, సాధికారతలో భాగంగా ముందుకు తీసుకువెళ్ళవలసిన బాధ్యత మనందరిదని గుర్తుచేశారు. మహిళలకు ప్రతి పనిలో పురుషులతో సమానంగా గౌరవం, గుర్తింపు ఎంతో ముఖ్యమని అందుకోసం క్లిష్ట పరిస్థితుల్లో సైతం మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఆమె కోరారు. మహిళలు చేసే ప్రతి చిన్న పనిలో బయటకు కనిపించని కుటుంబ అవసరాలు దాగి ఉంటాయని, వాటికి కూడా వ్యంగ్య సంభాషణలు జోడించచడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. పురుషాధిపత్యం, కులాధిపత్యం, అణచివేత, హింస నుండి విముక్తి కావాలంటే రాజ్యాంగంలో డా॥ బి.ఆర్. అంబేద్కర్ పొందుపరచిన హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ★



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



# ళా నాయకుల

## దస్సు



### సమాజంలోని అసమానతలను తొలగించేందుకు సమిష్ఠి ప్రణాళిక, సమిష్ఠి నాయకత్వం అవసరం

– ప్రొఫెసర్, సూరేపల్లి సుజాత







శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ **సూరేపల్లి సుజాత** మాట్లాడుతూ 2021 సంIIకు గాను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన దేశం తీసుకున్న అంశం "Choose to Challenge" (సవాలు చేయడానికి ఎంచుకుందాం) అని తెలియజేశారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశం అయినప్పటికీ పరువు హత్యల పేరుతో జరుగుతున్న కుల దురహంకార హత్యలను సభ్యసమాజం ముక్త కంఠంతో ఖండించాలని భాగస్వాములను ఎంచుకునే స్వేచ్ఛ యువతీ యువకులకు ఇవ్వాలని కోరారు. సమిష్ఠి ప్రణాళిక, సమిష్ఠి నాయకత్వం రూపొందించుకుని సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభివృద్ధికోసం పోరాడి గెలిచిన అంబేడ్కర్ గారి ఆలోచనా విధానాలను కొనసాగించాలని కోరారు. మహిళల అభివృద్ధి, రక్షణకై ప్రభుత్వం అమలంచేస్తున్న పథకాలు, చట్టాలను గూర్చి ప్రతి ఒక్కరూ అవగాహన **కల్గి ఉండాలని సూచించారు.** అల్లడి దేవకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటి ప్రెసిడెంట్ ఎల్.శాంతి, కమ్యూనికేషన్ & రిసెర్చ్ కోఆర్డినేటర్ రాపాక ఝాన్సీరాణి, డాక్యుమెంటేషన్ కోఆర్డినేటర్ మానికొండ జోన్స్, ఫైనాన్స్ మేనేజర్ జె. నాగలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్లు జామి రమాదేవి, ఎస్. జ్యోతి, కమ్యూనిటీ మొబిలైజర్లు గోసాల ఝాన్సీరాణి, జూలపల్లి మంజుల, జి. ఝాన్సీ, మేడే వెంకట రమణ, గుంటూరు నాగమణి, దుర్గాభవాని, మరియు కస్తూరి, జి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో కమ్యూనిటీ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్న 25 మంది మహిళా నాయకులను గుర్తించి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 7 జిల్లాల నుంచి 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.**



పెదకాకానిలో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్

# బాలికల అభివృద్ధి మరియు సంరక్షణ తల్లిదండ్రులతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత

**బాలికల అభివృద్ధి మరియు సంరక్షణ తల్లిదండ్రులతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని డీబీఆర్‌సీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్ అన్నారు. డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో గుంటూరు పెదకాకాని బాలాజీనగర్‌లో నిర్వహించిన బాలికల సంరక్షణ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.** బాలికల అభివృద్ధి విద్యతోనే సాధ్యమని కాబట్టి ఆడపిల్లలను కూడా మగపిల్లలతో సమానంగా చూస్తూ, బాలికలను ఉన్నత విద్యవైపు ప్రోత్సహిస్తూ వారి చక్కని భవిష్యత్తుకు సహకరించాలని ఆయన కోరారు. ఆడపిల్లల్ని బడి మాన్పించి చిన్నవయసులోనే పెండ్లి చేయడం సరికాదని అలా చేయడం వలన తెలిసితెలియని వయసులో కుటుంబ బాధ్యతలు మోయలేక ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా నలిగిపోయే అవకాశం ఉందని వివరించారు. అందువలన ఎట్టిపరిస్థితుల్లోను ఆడపిల్లలకు 18 సం॥లు, మగపిల్లలకు 21 సం॥లు నిండితేనే పెండ్లిళ్ళు చేయాలని వివరించారు. బాల్యవివాహం జరిపిస్తే జరిమానాతో పాటుగా జైలుశిక్ష పడుతుందని చుట్టుపక్కల ఎవరైనా బాల్యవివాహం జరిపిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098, 100 నెంబర్లకు ఫోన్‌చేసి సమాచారం అందించాలని సూచించారు.

పెదకాకాని మహిళా పోలీసు సుల్తానా మాట్లాడుతూ ఆడపిల్లలకు రక్షణ అనేది ప్రస్తుత కాలంలో అతిపెద్ద సమస్యగా ఉందని దీనిని అధిగమించేందుకు తల్లిదండ్రులతోపాటు ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ ఆడపిల్లలకు అండగా నిలబడాలని కోరారు. యుక్తవయసులోని బాలికలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి సరైన అవగాహన కల్పించేందుకు తల్లిదండ్రులు, టీచర్లు ముందుండాలని సూచించారు. ఇంట్లో, పాఠశాలలో, చుట్టుపక్కల ప్రదేశాలలో ఉన్నప్పుడు, ఆడుకునేటప్పుడు ఆడపిల్లలకు మగవారితో ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులతో ధైర్యంగా చెప్పాలని ఆడపిల్లలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ తీసుకువచ్చిన అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక మొదలైన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆడపిల్లల అభివృద్ధికై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆడపిల్లలు మగపిల్లలతో సమానంగా అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు.

గుంటూరులోని పెదకాకాని, నంబూరులో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో స్థానిక సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఎ.ఎన్.ఎమ్.లు, ఆశా వర్కర్లు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. ⁕



వడ్డేశ్వరం, గుంటూరు



కృష్ణలంక, విజయవాడ

వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మహిళా వేస్ట్ పిక్కర్లకు శానిటరీ నాప్కిన్ల పంపిణీ



వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




మార్చి 13న నిర్వహించిన సదస్సులో మత్స్యకారులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్. ఆదినారాయణ, ఛైర్మన్, రైతు ఉత్పత్తి సంఘం, అద్దంకి

# గిరిజన మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సులు




మార్చి 15న నిర్వహించిన సదస్సులో మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జామి రమాదేవి. వేదికపై ఫిషరీస్ డి.డి. సురేష్, ఫిషరీస్ ఎ.డి. సి.హెచ్. వెంకటేశ్వరరావు తదితరులు

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలోని గిరిజన మత్స్యకారులకు "ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహనా సదస్సులు" నిర్వహించడం జరిగింది.**

ఈ సదస్సులలో గిరిజన మత్స్యకారులంతా చేప పిల్లల పెంపకం, వలలు, మోటారు సైకిళ్లు, ఐస్‌బాక్సులు మొదలైన వాటికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. లైసెన్సులు లేని మత్స్యకారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని, లైసెన్సులు కలిగి ఉండడం వలన స్వేచ్ఛగా చేపలు పట్టుకునేందుకు వీలుంటుందని సూచించడం జరిగింది. మత్స్యకారులు ఉత్పత్తి సంఘాల ంగా ఏర్పడడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుకోవడం సులభతరం అవుతుందని వివరించడం జరిగింది. ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడినట్లయితే మత్స్యకారులు తాము పట్టిన చేపలను మధ్యవర్తులకు అమ్మనవసరం లేకుండా మార్కెట్ ఏర్పాటుచేసుకుని స్వయంగా చేపలను అమ్ముకునేందుకు వీలుగా ప్రభుత్వం సహకరిస్తుందని తెలియజేశారు. అంతేకాక మత్స్యకారులు సహకార సంఘాలుగా ఏర్పడి పొదుపు చేసుకోవడం అలవరచుకోవాలని సూచించారు.

డి.బి.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్లు డి. కోటేశ్వరరావు (ప్రకాశం), పి. రమాదేవి (కృష్ణా), రవితేజ, రమేష్ (గుంటూరు) ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ సదస్సులలో స్థానిక మత్స్యశాఖ అధికారులు, వాలంటీర్లు పాల్గొని గిరిజన మత్స్యకారులకు అవగాహన కల్పించారు. 3 జిల్లాల్లో 5 మండలాల్లోని మత్స్యకారులు పాల్గొన్నారు. *



విజయవాడ వై.ఎస్సార్ కాలనీలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మత్స్యకారులు




గుంటూరు జిల్లా లామ్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన కలగజేస్తున్న శాస్త్రవేత్తలు

# సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన

**సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన కల్పించేందుకు జనవరి 19, 2021న జిల్లా లోని సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండలాల్లోని 50 మంది రైతులను డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో లామ్ లోని కృషి విజ్ఞాన కేంద్రానికి ఎక్స్‌పోజర్ విజిట్‌కు / క్షేత్రస్ధాయి వ్యవసాయ సందర్శనకు తీసుకువెళ్ళడం జరిగింది.**

కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా॥ వి. సుబ్రహ్మణ్యం, డా॥ పి. హరిబాబు, డా॥ యం. దీప, డా॥ ఎం. గంగాదేవి, డా॥ అనిల్‌కుమార్, డా॥ అపర్ణ తదితరులు పాల్గొని రైతులకు సుస్ధిర వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ మరియు ప్రకృతి వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను గురించి వివరించారు.

డా॥ పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వ్యవసాయ మరియు ఇతర అనుబంధ శాఖలు రైతుల కొరకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలను గూర్చి రైతులకు అవగాహన కల్పించడం కృషి విజ్ఞాన కేంద్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అంతేకాక రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేందుకు అనువైన వ్యవసాయ పద్ధతులను వివరించేందుకు సంబంధిత అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. అవసరమైతే రైతుల భూముల్ని పరిశీలించి ఏ పంటలకు ఏ భూమి అనుకూలమైనదో కూడా చెప్పేందుకు ముందుంటామని హామీ ఇచ్చారు.

డా॥ దీప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ తీసుకునే ఆహారంలో భిన్నత్వం ఖచ్చితంగా ఉండాలని సూచించారు. రోజువారీ ఆహార పట్టికలో 50% ఆకుకూరలు, కూరగాయలు, 15% పిండి పదార్థాలు మరియు 25% పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని రైతులకు తెలియజేశారు. అయితే ఆహారంలో భిన్నత్వం పాటించాలి అంటే అధిక వ్యయంతో కూడుకున్నది కనుక రైతులంతా పెరటి తోటల పెంపకానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

డా॥ ఎం. గంగాదేవి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో రసాయనాలు వినియోగించకుండా సేంద్రీయ ఎరువులు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడం వల్ల నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించవచ్చని, అదేవిధంగా పొలంలో ఎప్పుడూ ఒకే పంటను కాకుండా వివిధ రకాల పంటలను పండిస్తూ పంట మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. అంతేకాక రైతులంతా ఐక్యంగా ఉండి గ్రూపులుగా ఏర్పడి ఎఫ్.పి.ఒ. లను ఏర్పాటు చేసుకున్నట్లయితే పంట కోత, ఎరువుల పిచికారీ మొ॥ పనులకు అవసరమయ్యే యంత్ర పరికరాలు ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా పొందవచ్చనీ మరియు వివిధ వ్యవసాయ అనుబంధ శాఖలు అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందడంలో రానున్న రోజుల్లో ఎఫ్.పి.ఒ.లు ప్రధానపాత్ర పోషిస్తాయని తెలియజేసి ఎఫ్.పి.ఒ.ల ప్రాముఖ్యతను వివరించారు.

మొక్కల సంరక్షణ విభాగం అధికారి డా॥ సి.హెచ్. అనిల్ కుమార్ మాట్లాడుతూ తేనెటీగల పెంపకాన్ని గురించి వివరించారు. తక్కువ పెట్టుబడితో తేనటీగల పెంపకం ప్రారంభించడం వల్ల రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. ఔత్సాహికులైన రైతులకు తేనెటీగల పెంపకంలో శిక్షణ ఇచ్చేందుకు సహకరిస్తామని తెలియజేశారు.

వర్మి కంపోస్ట్ తదితర సహజ / ప్రకృతి ఎరువుల తయారీ మరియు అదనపు ఆదాయ వనరులైన కోళ్ళు, చేపలు, తేనెటీగల పెంపకం మరియు వ్యవసాయ, ఇతర అనుబంధ శాఖలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సేవలను గూర్చి పాల్గొన్న రైతులంతా తెలుసుకున్నారు. ★



రైతు నేస్తం ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పుల్లడిగుంటలో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో సందర్శిస్తున్న రైతులు

## ప్రకృతి మరియు సుస్థిర వ్యవసాయ క్షేత్రాల సందర్శన

**తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పంటలను పండించేందుకు అనువైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతునేస్తం ఫౌండేషన్ నిర్వహిస్తున్న ప్రకృతి మరియు సుస్థిర వ్యవసాయ క్షేత్రాల సందర్శనకు రైతులను క్షేత్రస్థాయి సందర్శనకు తీసుకువెళ్ళడం జరిగింది.**

ఈ క్షేత్ర సందర్శనలో రైతునేస్తం వారు ఏర్పాటుచేసిన దేశీయ గోశాల మరియు వివిధ గోజాతులను పాల్గొన్న రైతులు తిలకించి వాటి విశిష్టతను తెలుసుకున్నారు. రైతు నేస్తం ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జగన్‌బాబు మాట్లాడుతూ రేతునేస్తం ఫౌండేషన్ ద్వారా రైతులకు ప్రకృతి మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఆదివారం క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు మరియు సంస్థ ఆధ్వర్యంలో పుల్లడిగుంట లోని 10 ఎకరాల పొలంలో పూర్తిగా ప్రకృతిసిద్ధమైన ఎరువులతో పండిస్తున్న 14 రకాల (కంది, వంకాయ, క్యాలిఫ్లవర్, క్యాబేజి, కొత్తిమీర, పాలకూర మొ॥) ఆకుకూరలు మరియు కూరగాయ పంటలను చూపించి సుస్థిర వ్యవసాయ పద్ధతులను గూర్చి వివరించారు.

రైతునేస్తం సంస్థ ప్రతినిధి ఎస్.కె. సుభాని మాట్లాడుతూ పాల్గొన్న రైతులకు వర్మి కంపోస్టు, జీవామృతం, బీజామృతం తదితర సహజ ఎరువుల తయారీని వివరించి ఏయే పంటలకు ఎరువులను ఏ మోతాదులో వినియోగించాలో తెలియజేశారు. ఎరువుల తయారీకి కావాల్సిన గోమూత్రం, ఆవుపేడ కోసం షెడ్స్ ఏర్పాటుచేసి గోశాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ సందర్శనలో డీబీఆర్‌సీ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప, కమ్యూనిటీ మొబిలైజర్ ఎమ్. వెంకటరమణ, డీబీఆర్‌సీ ట్రైనింగ్ కోఆర్డినేటర్ జాన్‌కెన్నడి, రైతులు పాల్గొన్నారు. ✱

## పెదవేగి ఆయిల్‌పామ్ తోటల సందర్శన



**ఎస్సీ, ఎస్టీ రైతులను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వైపు ప్రోత్సహించేందుకు సుస్థిర వ్యవసాయ పద్ధతులను గూర్చి అవగాహన కల్పించేందుకు జనవరి 25, 2021 న పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ రైతులను డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రాల సందర్శనకు పెదవేగి గ్రామంలోని పామ్ ఆయిల్ తోటలకు తీసుకువెళ్ళడం జరిగింది.**

క్షేత్ర సందర్శనలో పాల్గొన్న ఉద్యానవన శాఖ అధికారులు, ఇతర గ్రామస్థాయి అధికారులు రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ను గూర్చి వివరించారు. ఉద్యానశాఖాధికారి సురేష్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో రసాయనాలను వినియోగించకుండా సేంద్రీయ ఎరువులను వినియోగించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తుల ను పండించవచ్చని అన్నారు. పొలంలో పంట మార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. పామ్‌ఆయిల్, కోకో పంటలను చూపించి తెగులు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

గ్రామీణ ఉద్యానవన అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ఐకమత్యంతో గ్రూపులుగా ఏర్పడినట్లయితే ఎఫ్.పి.ఒ.లను రిజిస్టర్ చేయించుకోవచ్చుని, తద్వారా ఎరువుల పంపిణీ, పంట కోతలకు అవసరమయ్యే యంత్ర పరికరాలను సబ్సిడీ ద్వారా

ప్రభుత్వం నుండి పొందవచ్చని సూచించారు. పంట తెగులు నివారణకు ఉపయోగించే సహజ ఎరువుల తయారీ విధానాలను వివరించారు.

డి.బి.ఆర్.సి. ప్రతినిధి సింగవరపు జ్యోతి మాట్లాడుతూ ప్రకృతి/సేంద్రీయ వ్యవసాయం ద్వారా పంట నాణ్యత, దిగుడి ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయన్నారు. పంటలకు రసాయన ఎరువుల ను అధికంగా వినియోగిస్తున్న కారణంగా నేటి కాలంలో ఆరోగ్య సమస్యలు విపరీతంగా తలెత్తుతున్నాయని, కావున రసాయనిక పద్ధతులకు స్వస్తి పలికి ప్రకృతి వ్యవసాయం వైపు నడవాలని రైతులకు సూచించారు.

కూచిపూడి, రామ సింగవరం, పెదవేగి గ్రామాల నుండి ఈ సందర్శనలో పాల్గొన్న 31 మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండిస్తున్న పామ్ఆయిల్, కోకో, నిమ్మ, మామిడి తోటలను వీక్షించి సుస్థిర వ్యవసాయ పద్ధతులను గూర్చి తెలుసుకుని, తాము కూడా ఇకమీద ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తామని తెలియజేశారు. *



# లింగపాలెం మిర్చి తోటల సందర్శన

**వ్యవసాయ రంగంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో రైతులు రసాయన ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం చేసినట్లయితే నాణ్యమైన ఆహార ఉత్పత్తి, అధిక దిగుబడి మరియు ఆర్థిక ప్రగతిని సాధించగల రని ఉద్యానవన శాఖ అధికారిణి ఎల్. సువర్ణ అన్నారు.** పశ్చిమ గోదావరి జిల్లా లింగపాలెం మండలంలోని ఎస్సీ రైతులకు ఫిబ్రవరి 24, 2021న డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యానవన క్షేత్ర సందర్శనలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రైతులు పూర్తిగా రసాయన ఎరువులపై ఆధారపడడం, ఎక్కువ మోతాదులో రసాయనాలను ఉపయోగించడం వలన నాణ్యమైన ఉత్పత్తి మరియు అధిక దిగుబడి సాధించలేకపోతున్నారు. అందువలన సాధ్యమైనంత వరకు సేంద్రీయ ఎరువుల ను వినియోగించి ప్రకృతి వ్యవసాయ చేసేలా సిద్ధమవ్వాలని సూచించారు.

గ్రామ ఉద్యానవన శాఖ అసిస్టెంట్ టి. శ్రావణి మాట్లాడుతూ రైతులకు సుస్థిర వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి సాధించడం, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గూర్చి వివరించేందుకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ఎపుడూ అందుబాటులో ఉంటారని తెలియజేశారు. రైతులు ఎవరికైనా రైతు భరోసా పథకం ద్వారా ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం అందనట్లయితే స్థానిక గ్రామ ఉద్యానవన శాఖ అసిస్టెంట్ని సంప్రదించాలని తెలియజేశారు.

డి.బి.ఆర్.సి. ప్రతినిధి గోశాల ఝాన్సీ రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ-పాస్ నందు తమ పంటలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అపుడు మాత్రమే వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందగలరని సూచించారు.

పశ్చిమ గోదావరి జిల్లా లింగపాలెం మండలంలోని సింగ్ గూడెం, ధర్మాజి గూడెం, సుందరరావు పేట, గ్రామాల నుండి 48 మంది రైతులు పాల్గొని మిర్చిపంటను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. *



నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

# రైతు భరోసా కేంద్రాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- డా॥ ఎమ్. గంగాదేవి, వ్యవసాయ శాస్త్రవేత్త

**గ్రామ స్థాయిలో రైతులంతా రైతుభరోసా కేంద్రాల సేవలను వినియోగించుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందాలని కృషి విజ్ఞానకేంద్రం వ్యవసాయ శాస్త్రవేత డా॥ఎమ్. గంగాదేవి అన్నారు.**




మార్చి 24, 2021న డీబీఆర్సీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతోపాటు చేపలు, గొర్రెలు, తేనెటీగలు, పుట్టగొడుగుల ం, ఆవులు, కోళ్ళ పెంపకంతో అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు.

గుంటూరు జిల్లా సత్తెనపల్లి మండలం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. అమల కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న క్రాఫ్ ఇన్సూరెన్స్, ఈ క్రాప్ బుకింగ్, పండించిన పంటలను మార్కెటింగ్ చేసుకునేందుకు కల్పిస్తున్న సేవలను గురించి వివరించారు.

పశుసంవర్థక శాఖ అందిస్తున్న డైరెక్టర్ డా॥ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటుగా పశువుల పెంపకాన్ని చక్కని ఆదాయ వనరుగా మార్చుకోవాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయ డివిజనల్ యాంకర్ (ఎ.పి.సి.ఎన్.ఎఫ్) యన్.కె. మురళీమోహన్ నాయుడు వ్యవసాయంలో రసాయన ఎరువులను వినియోగించడం, పురుగు మందులను ఎక్కువసార్లు పిచికారీ చేయడం వలన రైతులు అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఎక్కువని తెలియజేశారు. కాబట్టి వీలైనంతవరకు సహజ ఎరువులను వినియోగించి ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఆరోగ్యంతో పాటు నాణ్యమైన అధిక దిగుబడి ధాన్యాల్ని పండించవచ్చని సూచించారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. టెక్నికల్ అసిస్టెంట్ ఎన్. గోపి కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ పనులు ఉండనటువంటి ఏప్రిల్, మే, జూన్ నెలలలో వ్యవసాయ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకుని అదనపు ఆదాయం పొందాలని సూచించారు.

గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్ ఎమ్. వెంకటరమణ స్థానిక అధికారులు మరియు 50 మంది రైతుల పాల్గొన్నారు.




# అర్హులైన రైతులకు 50 శాతం రాయితీ

- పి. బాలాజీ కుమార్, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకుడు

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని లాభసాటి పంటలు పండించాలని ఉద్యానవన శాఖ సహాయ సంచాలకుడు పి. బాలాజీ కుమార్ సూచించారు.** మార్చి 16, 2021న ఏలూరు లేడీస్ క్లబ్‌లో డీబీఆర్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులకు విత్తనాలు, మొక్కల కొనుగోలులో 50 శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పంట మార్పిడి, మైక్రో ఇరిగేషన్ పద్ధతుల ద్వారా అధిక దిగుబడి రాబట్టవచ్చని తెలియజేశారు. మరియు రైతులు ఉత్పత్తి సంఘాల ంగా ఏర్పడడం ద్వారా ప్రభుత్వం నుండి డ్రిప్పులు, స్ప్రింకర్లు మొ॥ యంత్ర పరికరాలను పొందవచ్చని తద్వారా పనిని సులభతరం చేసుకోవచ్చని సూచించారు.

వ్యవసాయ శాఖ డీడీ కె. బ్రహ్మయ్య మాట్లాడుతూ రైతుల ం ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతుల వెనుకబాటుకు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోలేకపోవడమే ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. రైతులందరూ గ్రామాల్లోని ఆర్‌బీకే సెంటర్ల ద్వారా అవసరమైన సమాచారం పొందవచ్చని మరియు ప్రతి రైతు ఆర్‌బీకే సెంటర్లలో పంట వివరాలను నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.

పశు సంవర్ధక శాఖ డీడీ కె. శ్రీరాంబాబు మాట్లాడుతూ పశువులకు భీమా చేయించడం వలన పాడి రైతులు నష్టపోరని తెలియజేశారు. రైతులు వ్యవసాయంతో పాటుగా గేదెల ం, మేకలు, కోళ్ళ పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని సంపాదించవచ్చని అన్నారు. పాడి పశువుల పెంపకంలో పశువులు చనిపోయినట్లయితే ప్రభుత్వం నుండి ఇన్సూరెన్సు మొత్తాన్ని పొందవచ్చని వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు, డీబీఆర్సీ రీసెర్చ్ అసిస్టెంట్ బి. రమణమూర్తి, డీబీఆర్సీ కమ్యూనిటీ మొబిలైజర్ గోశాల ఝాన్సీరాణి, సిటీ కోఆర్డినేటర్ బి. సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు. ✶




# రైతుల సంక్షేమానికై సుస్థిర వ్యవసాయం

- ప్రకృతి వ్యవసాయంతో ప్రపంచానికి మేలు
- తక్కువ ఖర్చుతో నాణ్యమైన మరియు అధిక దిగుబడి ఉత్పత్తులు
- పంట మార్పిడితో భూసార పరిరక్షణ
- ఆర్.బి.కె.ల ద్వారా రైతులకు చేయూత

రైతుల ఆర్థిక మరియు సామాజిక సంక్షేమానికి సుస్థిర వ్యవసాయం చక్కని అయుధమని తెలియజేస్తూ రైతులు, కౌలు రైతుల్ని ఆ మార్గంవైపు పయనించేలా చైతన్యవంతుల్ని చేసేందుకు డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు సుస్థిర వ్యవసాయంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఈ అవగాహనా కార్యక్రమాలలో వ్యవసాయశాఖ అధికారులు పాల్గొని రైతులకు సుస్థిర వ్యవసాయంపై అవగాహన కల్పించారు. పంటలకు రసాయన ఎరువులని ఎక్కువగా వినియోగించడం వలన ఆహార ఉత్పత్తుల నాణ్యత క్షీణించడంతోపాటు భూసారం కూడా తగ్గిపోతోందని వివరించడం జరిగింది. తక్కువ ఖర్చుతో సహజ వనరులతో తయారుచేసుకోగలిగే జీవామృతం, బీజామృతం, కషాయాలు, ఆవుమూత్రం, ఆవుపేడ వంటి సహజ ఎరువుల్ని పంట పొలాలకు ఉపయోగించడం వలన నాణ్యమైన ఆహార పంటలను పండించవచ్చని తెలియజేయడం జరిగింది మరియు సంవత్సరం పొడవునా ఒకే రకమైన పంటని కాకుండా కాలానుగుణంగా పంటమార్పిడి ద్వారా వ్యవసాయం చేయడం వలన భూసారాన్ని కాపాడుకోవచ్చని, తద్వారా పంటలకు అవసరమైన పోషకాల్ని అందించవచ్చని తెలియజేయడం జరిగింది. అంతేకాక వ్యవసాయంతో పాటుగా రైతులు ఆవులు, పొట్టేళ్లు, మేకలు, కోళ్ళ పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందే దిశగా సాగాలని సూచించడం జరిగింది. ఈ విధంగా రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, నాణ్యమైన పంటలను అందించే సుస్థిర వ్యవసాయంతో పాటుగా పశువుల పంపకం, విత్తన తయారీ మొదలైన వ్యవసాయ అనుబంధ పనుల ద్వారా సమీకృత ప్రకృతి సేద్యం చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటుగా మంచి ఆదాయాన్ని అందుకోగలరని వివరించి చెప్పడం జరిగింది.

గుంటూరు (ముప్పాళ్ళ), పశ్చిమ గోదావరి జిల్లా (మతంగూడెం), ప్రకాశం (కురిచేడు) లలో డీబీఆర్సీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమాలలో స్థానిక రైతుల పాల్గొని సుస్థిర వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకోవడం జరిగింది. ★









ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయాభివృద్ధిపై అవగాహనా సదస్సులు













**సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఎండనక, వాననక పొలంలో ఉంటూ ఆహార ధాన్యాల ఉత్పత్తిలో కర్త, కర్మ, క్రియ అన్నీ తానై జీవనం సాగిస్తున్న రైతుల జీవితాలు మాత్రం నేటికీ అధ్వానంగానే ఉంటున్నాయి.** సొంత భూమి లేని కౌలు రైతుల బ్రతుకులు ఇంకా నరకప్రాయం. అవగాహనలేమితో, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందలేకున్న రైతులు కొందరైతే, రసాయన ఎరువుల వినియోగం మరియు ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఆరుగాలం పండించిన పంటలను నష్టపోతున్న రైతులు మరికొందరు. కష్టమైనా, నష్టమైనా వ్యవసాయమే జీవనంగా గల రైతులు మరియు కౌలు రైతులను వ్యవసాయ రంగంలోనే అభివృద్ధి వైపు నడిచేందుకు అవసరమైన అవగాహనను కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయాభివృద్ధిపై అవగాహన సదస్సులకు శ్రీకారం చుట్టింది దళిత బహుజన రిసోర్స్ సెంటర్.

ఈ అవగాహనా సదస్సులలో ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా, రైతులకు 9 గం॥ ఉచిత విద్యుత్తు మరియు రైతులకు సున్నా వడ్డీతో ఋణాలు మొ॥ సంక్షేమ పథకాలను గురించి వివరించడం జరిగింది. మరియు వ్యవసాయ సంబంధిత సమస్యలు, అవసరాలకు రైతు భరోసా కేంద్రాలు ఏవిధంగా ఉపయోగపడతాయో తెలియజేసి రైతులు ప్రతిఒక్కరూ రైతు భరోసా కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. వివిధ ప్రాంతాలలో సదస్సులలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఉత్పత్తి సంఘాలను గూర్చి తెలియజేసి రైతులంతా సంఘాలుగా ఏర్పడడం వలన ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం సులభతరం అవుతుందని వివరించడం జరిగింది.

రైతులు, కౌలు రైతులు తమ పంటలను తప్పనిసరిగా రైతుభరోసా కేంద్రాలలో ఇ-పాస్, ఇ-గ్రూపులలో నమోదు చేయించుకోవాలని తద్వారా ప్రభుత్వం అందించే ఉచిత పంట భీమా పొందవచ్చని తెలియజేయడం జరిగింది. భూ యజమానులు కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు పొందడంలో సహకరించాలని, అందువలన భూ యజమానులకు ఎటువంటి నష్టం కలగదని వివరించడం జరిగింది. అంతేకాకుండా రైతులు వ్యవసాయంలో రసాయన ఎరువులను వినియోగించడం, ఎక్కువసార్లు మందులను పిచికారీ చేయడం వలన నాణ్యమైన మరియు అధిక దిగుబడి ఆహారపదార్థాలను పండించలేకపోతున్నారని కావున సాధ్యమైనంత వరకు సేంద్రీయ ఎరువులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించినట్లయితే నాణ్యమైన మరియు అధిక దిగుబడి ఆహార ఉత్పత్తి సాధించవచ్చని సూచించడం జరిగింది. పంట మార్పిడి విధానం, బిందు సేద్యం వంటి పద్ధతులు రైతులకు ఏవిధంగా ఉపయోగకరంగా ఉంటాయో వివరించడం జరిగింది.

3 జిల్లాలలో 10 గ్రామాలలోని రైతులు ఈ సదస్సులలో పాల్గొని వ్యవసాయాభివృద్ధికి అనువైన మార్గాలను గురించి తెలుసుకున్నారు. *




వర్క్‌షాప్‌కు హాజరైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డీబీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్

**రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించినప్పటికీ ఆయా పథకాల అమల ంలోని లోపాల కారణంగా నేటికీ విద్యార్థులు ఎన్నో ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి చర్చించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళే క్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు, సంక్షేమ పథకాలపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6, 2021న గుంటూరులోని హోటల్ రాయల్‌పార్క్ నందు నిర్వహించడం జరిగింది.**

ం ధైర్యంగా తమ సమస్యలను వినిపించాలని సూచించారు. గత 6 సంవత్సరాలలో నిరుద్యోగ యువత సంఖ్య ఎక్కువైందని, ఈ సమస్యను అరికట్టేందుకు నైపుణ్యాలు కలిగిన విద్యార్థులు వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకొని స్వయం ప్రతిపత్తివైపు పయనించాలని కోరారు.

రిటైర్డ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులందరూ సోషల్ మీడియా వినియోగంలో ముందున్నప్పటికీ జనరల్ నాలెడ్జ్ విషయాలలో వెనుకబడే ఉంటున్నారు. కాబట్టి విద్యార్థులు తమకున్న వనరులను సక్రమంగా

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

ఈ కార్యక్రమంలో డీబీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గత సం॥ ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల పేరుతో కేటాయించిన మరియు ఖర్చుచేసిన నిధుల/బడ్జెట్ వివరాలను తెలియజేసి ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కని వివరించడం జరిగింది. విద్యార్థులకు అందించే సంక్షేమ పథకాల అమలులోని లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు విద్యార్థులు ధైర్యంగా ముందుకు రావాలని కోరడం జరిగింది.

రీసెర్చ్ అసోసియేట్ పారా రమేష్ మాట్లాడుతూ అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ సరైన నైపుణ్యాలు లేకపోవడం, ఆత్మన్యూనత కారణంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు నేటికీ వెనుకబడే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే విద్యార్థుల వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, స్కాలర్‌షిప్‌ల వివరాలను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను వివరించడం జరిగింది. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు కృషి చేస్తామని డీబీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్ తెలియజేయడం జరిగింది.

డీబీఆర్‌సీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్, రీసెర్చ్ అసిస్టెంట్ రమణమూర్తి, ట్రైనింగ్ కోఆర్డినేటర్ జాన్ కెన్నడి తదితరులు పాల్గొన్నారు. ★


వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# విద్యతోనే గిరిజనుల అభివృద్ధి

– అల్లడి దేవకుమార్

రాష్ట్రంలో గిరిజనులు విద్య ద్వారానే వృద్ధిలోకి రావాలని, ప్రతిఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ పిలుపునిచ్చారు.




డిబిఆర్‌సి ఆధ్వర్యంలో జనవరి 27, సత్తెనపల్లి లోని 16వ వార్డు చెంచు కాలనీ లో 45 మంది, బుడగ జంగాల కాలనీలోని 30 మంది బాల-బాలికలకు రెండు విద్యా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని ప్రారంభించిన దేవకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న విద్యా కానుకలు, వసతి దీవెన, అమ్మ ఒడి వంటి పథకాల ను పూర్తి స్థాయిలో వినియోగించుకుని తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఎడ్యుకేషన్ సెంటర్లలోని పిల్లలకు డిబిఆర్‌సి ద్వారా ఒక్కొక్కరికి 5 కిలోల బియ్యం, కందిపప్పు, నూనె, సబ్బులు, నూనె, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో వెంకటరావు, మెప్మా సిసి పూర్ణకుమారి, డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, కమ్యూనిటీ మొబలైజర్ మేడా వెంకటరమణ, దావల ప్రేమ్‌కుమార్, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు. *

# సంక్షేమ క్యాలెండర్

## 2021-22 లో పథకాల అమలు ఇలా..



**2020-21లో హామీల ఫలాలను లబ్ధిదారులకు చేరవేసేందుకు ఏ నెలలో ఏ పథకాన్ని అమలు చేయనున్నారో వెల్లడిస్తూ 2019 ఆగస్టు 27వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి షెడ్యూల్‌ను ప్రకటించడమే కాకుండా అమలు చేశారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరం (2021-22) కూడా నవరత్నాల్లోని సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులకు ఏ నెలల్లో అందించేది ముందుగానే తెలియచేస్తూ పథకాల అమలు ప్రణాళిక క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.**

**ఏప్రిల్**
- జగనన్న వసతి దీవెన 1వ విడత
- జగనన్న విద్యా దీవెన 1 వ విడత
- రైతులకు వైఎస్సార్ సున్నా వడ్డీ రుణాలు (2019 రబీ)
- పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ సున్నా వడ్డీ రుణాల చెల్లింపులు

**మే**
- రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల భీమా (2020)
- వైఎస్సార్ రైతు భరోసా 1వ విడత
- మత్స్యకార భరోసా (వేట నిషేధ సబ్సిడి)
- మత్స్యకార భరోసా (డీజిల్ సబ్సిడీ)

**జూన్**
- వైఎస్సార్ చేయూత
- జగనన్న విద్యా కానుక

**జులై**
- జగనన్న విద్యా దీవెన 2వ విడత
- వైఎస్సార్ కాపు నేస్తం
- వైఎస్సార్ వాహన మిత్ర

**ఆగస్టు**
- రైతులకు వైఎస్సార్ సున్నా వడ్డీ చెల్లింపులు (2020 ఖరీఫ్)
- ఎంఎస్ఎంఈ, స్పిన్నింగ్ మిల్లులకు పారిశ్రామిక రాయితీలు
- వైఎస్సార్ నేతన్న హస్తం
- అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు

**సెప్టెంబర్**
- వైఎస్సార్ ఆసరా

**అక్టోబర్**
- వైఎస్సార్ రైతు భరోసా 2వ విడత
- జగనన్న చేదోడు (టైలర్లు, నాయీ బ్రాహ్మణులు, రజకులు)
- జగనన్న తోడు (చిరువ్యాపారులు)

**నవంబర్**
- వైఎస్సార్ ఈబీసీ నేస్తం

**డిసెంబర్**
- జగనన్న వసతి దీవెన 2వ విడత
- జగనన్న వసతి దీవెన 3వ విడత
- వైఎస్సార్ లా నేస్తం

**జనవరి**
- వైఎస్సార్ రైతు భరోసా 3వ విడత
- జగనన్న అమ్మ ఒడి
- పెన్షన్ పెంపు నెలకు రూ. 2500

**ఫిబ్రవరి**
- జగనన్న విద్యా దీవెన 4వ విడత

**నోట్:** ఇవి కాకుండా రెగ్యులర్‌గా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద, రైతులకు 9 గంటలు ఉచిత విద్యుత్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, పెన్షన్ కానుక మొదలైన పథకాలు అమలవుతాయి.




# ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులో
# ఎస్సీ, ఎస్టీల సామాజిక ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలి

**- ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్**

**ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో ఎస్సీ, ఎస్టీల సామాజిక ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి, జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించి ఖర్చు చేయాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు.** ఫిబ్రవరి 26, 2021న గుంటూరులోని హోటల్ వి రాయల్‌పార్క్ నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో "ఎస్సీ, ఎస్టీల సామాజిక ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ బడ్జెట్ ప్రాధాన్యత"పై నిర్వహించిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నీతి ఆయోగ్ మార్గదర్శకాల ప్రకారం కేంద్ర బడ్జెట్‌లో దళిత గిరిజనులకు నిధుల కేటాయింపులు లేవని, అయితే దేశ ప్రగతికి అన్ని వర్గాల వారి అభివృద్ధి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాటి పంపిణీకి అనువైన విధివిధానాల రూపకల్పన లోని లోపాల కారణంగా దేశప్రజలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని, ఫలితంగా పౌష్టికాహార ప్రమాణాలలో భారతదేశం 130వ స్థానానికి పడిపోయిందని తెలియజేశారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలు రైతులకు ఎంతో నష్టం కలిగించేవిధంగా ఉన్నాయని, విధివిధానాల రూపకల్పనలో సామాన్య ప్రజలు అత్యధిక లబ్ధిదారులుగా ఉండేలా చూడవలసిన అవసరముందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో దళిత గిరిజనులకు ఉన్న కొద్దిపాటి సౌలభ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో చేస్తున్న ఆలోచనలు దూరం చేస్తున్నాయని ఆయన అన్నారు. అధికారం మరియు వనరుల కేంద్రీకరణ సమాఖ్య స్ఫూర్తికి, ప్రజాస్వామ్యానికి హానికరమని ఆయన విశ్లేషించారు. దేశ ఆర్థిక వ్యవస్థ లోని కుల వివక్షత దళిత గిరిజనుల సామాజిక, ఆర్థికాభివృద్ధికి అవరోధంగా ఉన్నాయని ప్రైవేటీకరణ దేశంలో కుల, మత, జాతి, లింగ అసమానతలను ఎక్కువ చేస్తోందని వివరించారు.

**'డిక్కీ'** రాష్ట్ర నాయకులు కాకి ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారు నిర్ణయాధికారంలో భాగస్వాములైనప్పుడే దేశం సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి సంక్షేమ పథకం రూపకల్పన వెనుక భవిష్యత్ అభివృద్ధి ఉంటుందని, కావున అందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గూర్చి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ మరియు అణగారిన వర్గాల ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి సూచించేందుకు నిపుణులతో కూడిన రీసెర్చ్‌బృందం అవసరమన్నారు. నిర్ణయాధికారంలో ప్రముఖపాత్ర వహించే రాజకీయ రంగంలోను ఎస్సీ, ఎస్టీలు ముందుండాలని సూచించారు. కమ్యూనిటీలో సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంతో అడ్వకసీ నిర్వహించేందుకు లాబీయింగ్ కమిటీ ఏర్పాటుకై కృషి చేయాలని కోరారు. అంతేకాక అణగారిన వర్గాల అభివృద్ధికై కృషి చేస్తున్న వివిధ సంఘాలు, సంస్థల మధ్య సమన్వయానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

జూమ్ కాల్ ద్వారా సదస్సును ఉద్దేశించి మాట్లాడిన ప్రముఖ జర్నలిస్టు మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బడ్జెట్ అంటే కేవలం నెంబర్లు కావని, దేశ సామాజిక అభివృద్ధి కొరకై చర్చించి, నిర్ణయించిన బడ్జెట్ అని ఆయన అన్నారు. అయితే ప్రతి సం॥





మల్లేపల్లి లక్ష్మయ్య



కొరివి వినయకుమార్

బడ్జెట్‌కు ముందు ప్రవేశపెట్టే ఆర్థిక సర్వేలో గత కొన్ని సం॥లుగా దళిత బలహీన వర్గాల వారికి భాగస్వామ్యం లేకపోవడం మరియు ప్లానింగ్ కమిషన్ మనుగడలో లేకపోవడంతో బలహీన వర్గాల ఆకాంక్షలు బడ్జెట్‌లో ప్రతిబింబించడం లేదని ఆయన అన్నారు. ప్రతి యేటా బడ్జెట్ పేరిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులలో దేశంలోని ప్రతి ఒక్క పౌరుని శ్రమ దాగి ఉందని ఆయన గుర్తుచేశారు. ఖర్చు చేస్తున్న ప్రతి ఒక్క రూపాయికి టాక్స్ రూపంలో ప్రభుత్వానికి లెక్క చెల్లిస్తున్న సామాన్య పౌరునికి దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యం లేకుండా దనవంతునికే బల చేకూర్చాలన్న చందాన ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలు భవిష్యత్తులో సామాన్యునికి మరింత భారం కానున్నాయని ఆయన వివరించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం దళిత బలహీన వర్గాల విద్యాభివృద్ధిని అడ్డుకోవడమేనని విశ్లేషించారు. బడ్జెట్ కేటాయింపుల సమయంలో ప్లానింగ్ కమీషన్‌ను ఏర్పాటుచేసి అన్ని వర్గాలవారి అభివృద్ధికి సమాన అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం విధి విధానాలను రూపొందించి అమలు చేయాలని కోరారు.

డి.బి.ఎఫ్. వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సామాజిక ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వం కేటాయించే సబ్‌ప్లాన్ బడ్జెట్ ఆవశ్యకతను వివరించారు. సామాజిక ఆర్థికాభివృద్ధి సాధించడం ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. అయితే అందరూ సామాజికంగా (అనగా చదువు, ఆరోగ్యం, వసతి మొ॥) మరియు ఆర్థికంగా స్థిరత్వం సాధించేలా చూసుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని వివరించారు. అందుకు అవసరమయ్యేలా సంక్షేమ పథకాల రూపకల్పన మరియు అమలుకై ప్రభుత్వం క్షేత్రస్థాయి సర్వే నివేదికలను పరిశీలించాలని అన్నారు. నిర్ణయాధికారంలో ఎస్సీ, ఎస్టీలకు భాగస్వామ్యం కల్పించాలని అన్నారు. దళిత గిరిజన సంఘాలు, ఇతర సంస్థలు ప్రభుత్వాన్ని నిందించే తత్వాన్ని విడిచిపెట్టి ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీలోని సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రశ్నించే తత్వంతో పరిష్కార మార్గాలవైపు పయనించాలని సూచించారు.

డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్‌ప్లాన్ పేరుతో ఎస్సీ, ఎస్టీలకు బడ్జెట్ కేటాయిస్తున్నప్పటికీ నిధులను సదరు పథకాలకే వినియోగించాలని అన్నారు. సబ్‌ప్లాన్ బడ్జెట్ అనగానే కేవలం ఒకటి లేదా రెండు శాఖలను గూర్చి మాత్రమే ఆలోచిస్తున్నామని అయితే సబ్‌ప్లాన్ నిధులు కేటాయించబడుతున్న ప్రతి ప్రభుత్వ శాఖ మరియు ఆయా శాఖలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో రాజ్యాంగ నిర్మాత డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సదస్సులో వివిధ సంఘాల నాయకులు, మాదిగాని గురునాధం, మేడిద బాబురావు, మురికిపూడి దేవపాల్, ఈరి రాజశేఖర్, కృష్ణమోహన్, డి.బి.ఆర్.సి. వివిధ జిల్లాల సమన్వయకర్తలు మరియు 110 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ★

# ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ బడ్జెట్ రూపకల్పనలో ఆయా వర్గాలకు భాగస్వామ్యం కల్పించాలి

**2020-21 ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ బడ్జెట్ రూపకల్పనలో ఆయా వర్గాలకు భాగస్వామ్యం కల్పించాలని వివిధ జిల్లాల్లో నిర్వహించిన దళిత గిరిజన ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశములు ద్వారా ప్రభుత్వానికి సూచించడం జరిగింది.** గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లోని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో "మన బడ్జెట్-మన ప్రాధాన్యత" అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రధాన వక్తగా పాల్గొన్న దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, మేధావులతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు నిర్వహించడం ద్వారానే ఆయా వర్గాల ఆకాంక్షలను, కోరికలను నెరవేర్చడానికి అవకాశాలుంటాయని ఆయన అన్నారు.

ప్రతి జిల్లా కేంద్రంలో దళిత గిరిజన మహిళల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను ఏర్పాటుచేసేందుకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించాలని, 2019లో నోడల్ ఆమోదించిన విధంగా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు నిధులను పెంచాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

లక్షలాదిమంది ఎస్సీ, ఎస్టీ కౌలుదారులకు పంటసాగుదారుల చట్ట ప్రకారం గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారు రైతు భరోసా మరియు ఇతర సబ్సిడీలు వినియోగించుకునే విధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. ఎస్టీలకు ఏజెన్సీ ప్రాంతంలో అమలుచేస్తున్న సంపూర్ణ పోషణ ప్లస్ పథకాన్ని మైదాన ప్రాంతంలో చెత్తను ఏరుకుని జీవిస్తున్న ఎస్టీలకు కూడా విస్తరించాలని, అపరిశుభ్ర వృత్తులలో పనిచేస్తున్న కుటుంబాలలో చదువుకుంటున్న బాలబాలికలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు రాష్ట్రంలో అమలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. *




**దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్ ఎస్. జ్యోతి** అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సేవ్ మిషన్ సంస్థ అధ్యక్షుడు ఎమ్. నికోలా, ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్, కెవిఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రవీంద్రనాథ్, స్థానిక అడ్వకేట్ మోహన్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.




**దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ గుంటూరు జిల్లా కన్వీనర్ ఎమ్. చిన్నప్ప** అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బ్యాంకు ఉద్యోగస్థుల సంఘం నాయకులు మేడిద బాబూరావు, మాల మహానాడు జాతీయ నాయకుడు గోళ్ళఅరుణ్, సీడ్స్ సి.ఇ.ఒ. రోషన్‌కుమార్, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. దేవపాల్, కె.వి.పి.ఎస్. కృష్ణమోహన్, సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్, రమేష్, అశ్విని కుమార్, డీబీఆర్‌సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కృష్ణా జిల్లా కన్వీనర్ జామి రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వికలాంగుల జాతీయ నాయకుడు కిరణ్‌రాజు, కె.వి.పి. ఎస్. రాష్ట్ర అధ్యక్షులు ఎ. మాల్యాద్రి, ఎస్.డి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాథం, ఎమ్మార్పీఎస్ నాయకురాలు స్వర్ణకుమారి, విజయవాడ ఎస్టీ ఎన్.టి. ఎఫ్. మహిళా నాయకురాలు బొజ్జగాని పద్మావతి, మాల మహానాడు నాయకుడు ఎస్. బాలస్వామి, దళిత హక్కుల పోరాట సంఘం నాయకుడు ప్రసాద్, మాస్టిన్ సంఘం నాయకురాలు ఎమ్. రమణి, మాల మహానాడు మహిళా నాయకురాలు వై. సుజాత, డీబీఆర్‌సీ సిటీ కోఆర్డినేటర్ ఝాన్సీ, వై.సీ.ఎన్. మూర్తి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.




దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రకాశం జిల్లా కన్వీనర్ రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిపిఎఫ్ సంస్థ, స్థానిక ఎన్‌జిఒ ప్రతినిధి కత్తి శ్రీను, డీబీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్, డి.హెచ్.పి.ఎస్. కార్యదర్శి కె. సుబ్బారావు, దార్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా నంబూరు లోని వేస్ట్ పిక్కర్లకు బియ్యం పంపిణీ కార్యక్రమము

# నాడు-నేడు, అమ్మఒడి కార్యక్రమాల ద్వారా విద్యా, ఆరోగ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం

– డి. ఆనంద నాయక్,
పి.డి., డి.ఆర్.డి.ఎ.

**విద్య ఆరోగ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందని డిఆర్‌డిఎ పీడీ డి. ఆనంద నాయక్ అన్నారు.**

జనవరి 23, 2021న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గుంటూరు రెవిన్యూ భవన్‌లో దళిత, గిరిజన సాధికారిత జిల్లా సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు, అమ్మఒడి కార్యక్రమాల ద్వారా విద్యా, ఆరోగ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, ఈ పథకాలను ఎస్సీ, ఎస్టీ వర్గాలవారు సద్వినియోగం చేసుకున్న నాడే దళిత, గిరిజన సాధికారత సాధిస్తారని, ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తి ప్రకారం సబ్‌ప్లాన్ నిధులు ఖర్చుచేయాలని వివరించారు.

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా వివిధ శాఖల ు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఆయా వర్గాలకు చేరేవిధంగా అవగాహన కల్పించేందుకు డి.బి.ఆర్.సి. అన్ని జిల్లాల్లో దళిత, గిరిజన సాధికారత సదస్సులు నిర్వహిస్తున్నామని గ్రామస్థాయి నుండి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు అవగాహన కల్పిస్తున్నామని వారు వివరించారు.

డి.ఎస్.డబ్ల్యు. అధికారి ఎస్. ఓబుల్‌నాయుడు మాట్లాడుతూ మొదటి తరగతి నుండి ఇంటర్ వరకు అమ్మఒడి, డిగ్రీ, పోలిటెక్నిక్ విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అమలు చేస్తున్నామని, అన్ని వర్గాలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతమైన చదువులు చదువుకోవాలని వారు వివరించారు.

ఈ సదస్సులో అగ్రికల్చర్ జె.డి. విజయభారతి, ఫిషరీస్ డి.డి. సురేష్, పశు సంవర్ధక శాఖ డైరక్టర్ పి. రామాంజనేయుల ు, ఎస్.బి.ఐ. బ్యాంకు మేనేజర్ ఎమ్. సునీల్, సోషల్ ఆడిట్ ఆఫీసర్ నాగరాజు తదితరులు పాల్గొని ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల గురించి వివరించారు.

ఈ సదస్సుకి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు బి. రమణమూర్తి, జాన్ కెనడి, బందెల రమేష్, జూలపల్లి మంజుల, వద్దే రవితేజ, మేడే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ✶






ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




ఏలూరు లేడీస్‌క్లబ్‌లో జనవరి 22 వ తేదీన డి.బి.ఆర్.సి. నిర్వహించిన సదస్సులో **మాట్లాడుతున్న అల్లడి దేవకుమార్, వేదికపై డీఆర్‌డీఏ అడిషన్ ప్రాజెక్టు డైరెక్టర్ పార్థసారధి డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సూర్యచక్రవేణి,** అడ్వకేట్ **ప్రసాద్,** జువైనల్ వెల్ఫేర్ అధికారి జె. రాజేంద్ర, మేతర అజయ్‌బాబు, **శింగవరపు జ్యోతి** తదితరులు

**విద్య ద్వారానే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సాధ్యమని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అన్నారు.**

డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో ఏలూరు లేడీస్‌క్లబ్‌లో జనవరి 22, 2021న దళిత గిరిజన సాధికారత కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత దళితులపై ఉందన్నారు. నాడు-నేడు, జగనన్న విద్యా కానుక లాంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతున్నాయన్నారు. డీఆర్‌డీఏ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ పార్థసారధి మాట్లాడుతూ మహిళలు డ్వాక్రా గ్రూపుల ద్వారా అభివృద్ధి సాధించాలన్నారు. వైఎస్ఆర్ అసరా పథకం ద్వారా నాలుగు విడతలుగా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 'సేవ్' మిషన్ అధ్యక్షులు నికోలా, గోసాల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. ★




# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**– ఇ. మురళి,** ఇ.డి., కృష్ణా జిల్లా ఎస్సీ కార్పొరేషన్

**రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను దళితులు అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇ. మరళి కోరారు.** జనవరి 28, 2021న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన దళిత గిరిజన సాధికారత సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో ఉన్న ఎస్సీ కుటుంబాలు అన్ని విధాలా అభివృద్ధి చెందడానికి కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు తాను అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా నగర పరిధిలో ఉన్న దళిత మహిళలు, యువత పారిశ్రామికంగా ఎదిగేందుకు అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన పథకాలను తెలుసుకునేందుకు విజయవాడలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందడం ప్రతి ఒక్కరి హక్కని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి రుగ్మందరావు, డీబీఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, సత్యనారాయణ, డాక్టర్ రమేష్, కిరణ్‌రాజు, దేవపాల్, వై.సి.ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు. ★





# డీబీఆర్‌సీ బృందానికి నైపుణ్యాభివృద్ధిపై శిక్షణా కార్యక్రమము

**దళిత బహుజనులు, మహిళలు, పిల్లలు, వేస్ట్ పిక్కర్లతో పనిచేస్తున్న క్రమంలో స్టాఫ్ యొక్క శక్తి సామర్ధ్యాలను పొంపొందించేందుకు మార్చి 27, 28 తేదీలలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గుంటూరు అరండల్‌పేట లోని హోటల్ వి రాయల్ పార్క్ నందు "కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం" నిర్వహించడం జరిగింది.**

ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్టు ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ కమ్యూనిటీ సమస్యలు, వారి అభివృద్ధికై కృషి చేస్తున్న కార్యకర్తలు సాధించగలమనే ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. కమ్యూనిటీ అభివృద్ధికై ధైర్యంగా పోరాడేందుకు కమ్యూనిటీని ప్రభావితం చేసే పోరాట స్ఫూర్తిని కలిగి ఉండాలని వివరించారు. నిస్సహాయ స్థితి నుండి అనేకులకు సహాయం అందించే స్థాయికి ఎదిగిన నాయకుల స్ఫూర్తి కథలను గుర్తుచేశారు. కమ్యూనిటీ అభివృద్ధే ధ్యేయంగా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. చిన్ననాటి నుండి అంటరానివారుగా వివక్షను ఎదుర్కొని భారతదేశ రాజ్యాంగ నిర్మాతగా, అత్యున్నతంగా ఎదిగిన వైనాన్ని గుర్తుచేస్తూ వెనుకబాటుతనం, వాయిదావేసే పద్ధతులను విడనాడాలని సూచించారు. ఆలోచనలు, మనసును నియంత్రణలో ఉంచగలిగినవారు అద్భుతాలను సృష్టించగలరని వివరించారు.

అనంతరం డీబీఆర్‌సీ కార్యకర్తలకు అడ్వకసీలో భాగంగా సోషల్ మీడియాను (ఫేస్‌బుక్, వాట్సాప్) ఏవిధంగా ఉపయోగించాలనే విషయాలను వివరంగా తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డీబీఆర్‌సీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, డా. నాగరాజు, మరియు గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి డీబీఆర్‌సీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. *



విజయవాడ కృష్ణావారధి క్రింద డేరాలు వేసుకుని జీవిస్తున్న వేస్ట్‌పిక్కర్లను రెవిన్యూ శాఖవారు వారుంటున్న స్థలం ఖాళీ చేయమని ఒత్తిడి చేయడంతో వారు డి.బి.ఆర్.సి. ప్రతినిధి ఝాన్సీకి తెలియజేయగా వెంటనే తను ఆ సమస్యలను గురించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రుక్మందరావు స్వయంగా ఫీల్డ్‌కు వచ్చి వారి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు.


ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న

# ఎడ్యుకేషన్ సెంటర్లకు హాజరవుతున్న వేస్ట్ పికర్ల బాల బాలికలు







బాల బాలికలకు కాస్మొటిక్స్ కిట్ల పంపిణీ



బాల బాలికలకు పలకల పంపిణీ

ఎడ్యుకేషన్ సెంటర్లు నిర్వహించబడుతున్న ప్రాంతాలు:

## గుంటూరు, విజయవాడ, తెనాలి, సత్తెనపల్లి, ఒంగోలు, ఏలూరు

మొత్తం కేంద్రాలు: **28**, హాజరవుతున్న పిల్లలు: **730**

దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాద. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# డీబీఆర్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలు

## Govt. urged to grant sops to rag-pickers

Safai karamcharis' State meet held in Vijayawada



The government has been urged to ensure life and social security of the safai karamcharis.

## శిక్షణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న చుక్క శామ్యూల్ అనిల్‌కుమార్

కేదారేశ్వరపేట, మార్చి 20(ప్రభ న్యూస్) : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో విజయవాడ, మంటూరు వేస్ట్ పిక్కర్స్ పాలకవర్గ సభ్యుల శిక్షణా తరగతులు విజయవాడలోని ప్రెస్ క్లబ్ నందు శనివారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కో-ఆపరేటివ్ సూపర్వైజర్ బందెల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా గా కోపరేటివ్ సీఈవో చుక్క శామ్యూల్ అనిల్ కుమార్ పాల్గొని కోపరేటివ్ యొక్క విధి విధానాల గురించి సభ్యత్వం గురించి పొదుపు ,కోపరేటివ్ లో సభ్యులుగా ఉండటంతో ఉండే లాభాలను గురించి తెలియజేసి వేస్ట్ పిక్కర్స్ నువ్వు సభ్యులుగా చేరి కోపరేటివ్ ద్వారా ఉన్న లాభాలు పొందాల్సి ఉందని కోరారు. ముఖ్యఅతిథిగా పి రమాదేవి విచ్చేసి ఇ వేస్ట్ పిక్కర్స్ కొరకు కోపరేటివ్ మొదలు పెట్టడం చాలా శుభ పరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డి.బి.ఆర్.సి సిటీ కోఆర్డినేటర్లు జి ఝాన్సీ రాణి, వి రవి తేజ, మూర్తి పాల్గొన్నారు.

## నవరత్నాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

## ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన




## సఫాయి కర్మచారుల చైతన్య యాత్ర ప్రారంభం



## బడ్జెట్ రూపకల్పనలో అవకాశం ఇవ్వండి

గాంధీనగర్, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ బడ్జెట్ రూపకల్పనలో ఆయా వర్గాలకు అవకాశం ఇవ్వాలని దళిత, గిరిజన బడ్జెట్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడ రాజ్ కుమార్ కోరారు. దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ ఆధ్వర్యంలో గురువారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి జిల్లా కేంద్రంలో దళిత, గిరిజన మహిళల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు నిధులు పెంచాలని కోరారు. గిరిజన సంఘాల ఐక్య వేదిక జాతీయ కన్వీనర్ మాదిగాని గురునాథం మాట్లాడుతూ.. లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ కౌలుదారులకు పంట సాగుదారుల చట్టం ప్రకారం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. రైతు భరోసా, ఇతర రాయితీలు వినియోగించుకునేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం నాయకురాలు [illegible], ఎస్.బాలస్వామి మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేస్తున్న సంపూర్ణ పోషణ ప్లస్ పథకాన్ని మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకూ వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పి.రమాదేవి, కిరణ్‌రాజు, బొజ్జ గాని పద్మావతి, ప్రసాద్, ఎం.రమణి, వై.సుజాత, ఝాన్సీ, వై.సి.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజ్‌కుమార్. పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్



డి.బి.ఆర్.సి. ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలుపై నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రజా సమీక్షా సమావేశంలో చర్చించి చట్టానికి చేయవలసిన సవరణలు మరియు చట్టాన్ని పటిష్టంగా అమలుపరచడానికి చేసిన ప్రతిపాదనలను మెమొరాండం రూపంలో జనవరి 21వ తేదీన సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శ్రీమతి **కె. సునీత** గారికి అందజేసిన **అల్లడి దేవకుమార్, మురికిపూడి దేవపాల్, బి. రమణమూర్తి.** ప్రతిపాదనలను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ వాటిని అమలు చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మురళీకృష్ణ ట్రస్టు, డి.బి.ఆర్.సి.ల ఆధ్వర్యంలో, 'కేర్ & షేర్ ఇటాలియా' సహకారంతో విజయవాడలో 7.02.2021న మహిళా వేస్టు పిక్కర్లకు మూడు చక్రాల బల్లబండ్లు పంపిణీ చేస్తున్న కృష్ణా జిల్లా కలెక్టర్ **మహ్మద్ ఇంతియాజ్,** మురళీకృష్ణ ట్రస్టు సి.ఒ.ఒ. **కళామణి**, కృష్ణాజిల్లా జె.సి. **కె. మోహన్‌రావ్,** డి.టి.డబ్ల్యు.ఒ. **రుగ్మందరావు,** డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ **అల్లడి దేవకుమార్,** కృష్ణాజిల్లా కోఆర్డినేటర్ **జామి రమాదేవి** తదితరులు.

మార్చి 6న విజయవాడ హోటల్ ఐలాపురంలో నిర్వహించిన **"క్షేత్రస్థాయి మహిళా నాయకుల రాష్ట్ర సదస్సు"** కు వివిధ జిల్లాల నుండి హాజరైన మహిళా నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఆచార్య నాగార్జున యూనివర్శిటి ప్రొఫెసర్ **చల్లపల్లి స్వరూపరాణి.** వేదికపై హైకోర్టు న్యాయవాది **బి.ఎమ్. లీలాకుమారి,** శాతవాహన యూనివర్శిటి ప్రొఫెసర్ **సూరేపల్లి సుజాత** తదితరులు









**ఎ.పి. సాంఘిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. సునీతతో డి.బి.ఆర్.సి బృందం**

**DALIT BAHUJAN RESOURCE CENTRE**

D.No. 4-16-25/6, Bandlamudi Complex, 4th line, Bharatpet, Amaravathi Road, GUNTUR-522 002. Ph : 0863 - 2254271 e-mail : apdbrc@gmail.com